అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :100 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 02 - డిసెంబర్ - 2025

## తిరుపతిలోని హొటళ్లకు బాంబు బెదిరింపులు

కపిలతీర్థం వద్ద ఉన్న రెండు హొటళ్లకు బెదిరింపులు

రంగంలోకి దిగిన బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు

ఇటీవలే కలెక్టరేట్, టీటీడీకి కూడా

ఇలాంటి బెదిరింపులే వచ్చిన వైనం



తిరుపతి : ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. నగరంలోని పలు హొటళ్లను మిగతా..2లో

## దిత్వా తుఫాన్ ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు

దిత్వా తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని

రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు తెలిపారు.

తుఫాను దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



విశాఖపట్నం, డిసెంబరు1 : దిత్వా తుఫాన్ బలహీనపడి.. ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు తెలిపారు. తుఫాను మరింతగా బలహనపడి వాయుగుండంగా మారుతోందని వెల్లడించారు. ఇది ప్రస్తుతం నైరుతీ, పశ్చిమ మధ్య బంగాళాఖాతాలను ఆనుకుని కొనసాగుతోందని వివరించారు. మిగతా..2లో

## మేడారం ఆలయ అభివృద్ధి పనులపై
# సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

- మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.
- ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.


మిగతాది 2లో

హైదరాబాద్ , డిసెంబరు1: మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు అధికారులు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని

## ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? ..

రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్


2

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక బతుకులు భారమైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెల్లడించారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు ఇంది నిదర్శనమని చెప్పారు.

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు ఖమ్మం కౌలు రైతు బానోతు మిగతా..2లో

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను
# గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదు

వనపర్తి, నారాయణపేట్ జిల్లాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ప్రసంగం


వివరాలు 2లో..

హైదరాబాద్ : బీసీలు ఎంతమంది ఉన్నారో వందేళ్లుగా లెక్కలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సామాజిక కుల సర్వే చేసి అన్ని కులాల లెక్కలు తీసుకున్నామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని విమర్శించారు. ఓవైపు కేసీఆర్ చేసిన అప్పులు తీరుస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించవద్దని సూచించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదని చెప్పారు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలని, ప్రభుత్వంతో కలిసి పని చేసే వారిని గెలిపిస్తేనే గ్రామం బాగు పడుతుందని సూచించారు.

## సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి పని చేస్తున్నామన్న ఉప ముఖ్యమంత్రి


2

- మీడియా ఒత్తిడి కారణంగానే బ్రేక్ ఫాస్ట్ చర్చ జరిగిందని వెల్లడి
- కర్ణాటక కాంగ్రెస్‌లో గ్రూప్‌లు అంటూ ఏవీ లేవని స్పష్టీకరణ

ఢిల్లీ : ఇటీవల ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో బ్రేక్‌ఫాస్ట్ చర్చలకు ఎందుకు కూర్చున్నామనే విషయాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి

## మోదీ వ్యాఖ్యలపై వ్యాఖ్యానించేందుకు
## రాహుల్ గాంధీ నిరాకరణ, స్పందించిన ప్రియాంక

- పార్లమెంటులో డ్రామాలు వద్దన్న ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రజా సమస్యలపై చర్చ లేనప్పుడు పార్లమెంటు ఎందుకని ప్రియాంక ప్రశ్న
- చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని కౌంటర్



ఢిల్లీ : పార్లమెంటులో డ్రామాలొద్దన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలపై స్పందించేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించగా, ఆయన సోదరి, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర చట్ట సవరణ (ఎస్ఐఆర్), ఢిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. ఇవి ప్రజాప్రయోజన అంశాలని ఆమె అన్నారు. ఈ అంశాలపై పార్లమెంటులో చర్చిద్దామని, వీటిపై చర్చ లేనప్పుడు ఇక పార్లమెంట్ దేనికని ఆమె ప్రశ్నించారు. ప్రజా సంబంధ అంశాలపై సభలో మాట్లాడటం లేదా లేవనెత్తడం డ్రామా అని అనడం సరికాదని ఆమె అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యయుతంగా జరగాల్సిన చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని ఆమె అభివర్ణించారు. కాగా, ఈరోజు శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. నేటి నుంచి 19వ తేదీ వరకు సమావేశాలు జరగనున్నాయి.

## మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని
# షేక్ హసీనాకు జైలు శిక్ష

- భూ కేటాయింపుల కుంభకోణంలో షేక్ హసీనాకు ఐదేళ్ల జైలు శిక్ష
- ఆమె సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, మేనకోడలికి రెండేళ్ల శిక్ష
- ఇదే కేసులో మరో 14 మందికి ఐదేళ్ల చొప్పున జైలు విధించిన కోర్టు
- ఇవన్నీ రాజకీయ ప్రేరేపిత కేసులని ఖండించిన హసీనా కుటుంబం


2లో

ఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు-4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు.

## మేమిద్దం ఒకేలా ఆలోచిస్తాం


2

- రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలని ప్రజలను కోరితే అంతా కలిసి అనూహ్యమైన మద్ధతు ఇచ్చారని
- 18 నెలల్లో ఒక్క పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లను ఖర్చు పెట్టాం.

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను ఒకేలా ఆలోచిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఏలూరు జిల్లా లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన మిత్రుడు పవన్ కల్యాణ్ చెప్పినట్లు రాబోయే 15 ఏళ్లు కూడా కూటమి అధికారంలో ఉండాలనేది తన ఆకాంక్ష అని తెలిపారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలని ప్రజలను కోరితే అంతా కలిసి అనూహ్యమైన మద్ధతు ఇచ్చారని తెలిపారు. 164 సీట్లలో కూటమి అభ్యర్థులను

## స్థానిక పోరు బీఆర్ఎస్‌కు ఛాలెంజ్‌గా మారిందా?

ఎమ్మెల్యేలులేని నియోజకవర్గాల్లో సీన్ రివర్స్ కానుందా?




హైదరాబాద్/ : పార్టీ ఆవిర్భావం (2001లో) తర్వాత కొద్దినెలలకే వచ్చిన స్థానిక ఎన్నికలతో సత్తా చాటుకుని రాజకీయంగా గట్టి పునాది వేసుకున్న బీఆర్ఎస్ పార్టీకి.. ఈసారి స్థానిక ఎన్నికలు సవాల్ గా మారే పరిస్థితి కన్పిస్తోంది. పదేళ్ల అధికారం చేజారింది. ప్రతిపక్షంలోకి వచ్చిన వెంటనే..ఓటమి నుంచి కాస్త తెరుకుని మళ్లీ రేసు మొదలు పెట్టింది కారు పార్టీ. ఇప్పటినుంచే సీరియస్గా పనిచేసుకుంటూ వెళ్తున్నారు గులాబీ నేతలు. అయితే రాష్ట్రస్థాయిలో దూకుడు బానే ఉన్నా..రూరల్ పాలిటిక్స్‌ను మాత్రం పట్టించుకోవడం లేదన్న చర్చ జరుగుతోంది. ఎంతసేపు రాష్ట్రస్థాయిలో కాకుండా..గ్రామాల్లో పార్టీ క్యాడర్, లీడర్లకు భరోసా కల్పించేలా ఏ ఒక్క కార్యక్రమాన్ని గట్టిగా చేపట్టలేకపోయారనే విమర్శలు వస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 39 సీట్లు గెలుచుకుంటే అందులో పది మంది కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. ఇంకో ఇద్దరు శాసనసభ్యుల అకాల మరణంతో బైపోల్స్ వస్తే అవి కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్లాయి. ఇక బీఆర్ఎస్‌కు మిగిలింది 27 మంది ఎమ్మెల్యేలు. ఆ నియోజకవర్గాల్లో మాత్రమే ఎమ్మెల్యేల చొరవతో పంచాయతీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయట. ఇక ఎమ్మెల్యేలు లేని చోట.. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ జంపింగ్ ఎమ్మెల్యేలు ఉన్నచోట కారు క్యాడర్‌కు దిశానిర్దేశం చేసే దిక్కే కరువైందనే టాక్ నడుస్తోంది. నియోజకవర్గ ఇంచార్జ్‌లలో చాలామంది యాక్టీవ్‌గా లేకపోవడం..నియోజకవర్గాన్ని పూర్తిగా వదిలేసి బీఆర్ఎస్ ముఖ్యనేతలతోనే తిరుగుతుండటంతో అక్కడ గులాబీదళానికి దిశానిర్దేశం చేసేవారే కరువయ్యారు. దీంతో పాటు..జంపింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఎవరికీ బాధ్యతలు అప్పగించకపోవడంతో ఈ ఎఫెక్ట్ కూడా సర్పంచ్ ఎన్నికలపై పడుతుందని క్యాడర్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. 2017లో అప్పటి బీఆర్ఎస్ మహాసభల్లో ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గమే ఇప్పటికీ కొనసాగుతోంది. మూడున్నరేళ్ల క్రితం 2022 జనవరిలో బీఆర్ఎస్ అధిష్టానం 33 జిల్లాలకు జిల్లా అధ్యక్షులను ప్రకటించింది. కానీ జిల్లా, పార్టీ అనుబంధ సంఘాలకు పూర్తి స్థాయి కార్యవర్గాలను మాత్రం నియమించలేదు. జిల్లాల్లో అన్ని రాజకీయ పార్టీలకు సంస్థాగతంగా కమిటీలున్నాయి. ఏడేళ్ల క్రితం బీఆర్ఎస్‌అధిష్టానం జిల్లా కమిటీలను రద్దు చేసి..పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో రాష్ట్ర కార్యదర్శులకు పార్టీ బాధ్యతలను అప్పగించింది. నియోజకవర్గాల్లో పార్టీ పరంగా తీసుకునే కీలక నిర్ణయాలపై అన్ని అధికారాలు స్థానిక ఎమ్మెల్యేలకు అప్పగించింది. ఈ ఏడాది ఏప్రిల్లో జరిగిన పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా సంస్థాగతంగా జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలు

## వందేమాతరం పై
# పార్లమెంట్ లో చర్చ..


2లో..

ప్రతిపక్ష పార్టీలతో ఏకాభిప్రాయం సాధించడానికి, సభ సజావుగా సాగేలా చూసేందుకు ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వారం పార్లమెంటు ప్రత్యేక చర్చను నిర్వహించనుంది.

నేడు (డిసెంబర్ 1న) పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈరోజు ప్రారంభమైన పార్లమెంటు శీతాకాల సమావేశాలకు, ఎన్నికలు జరగనున్న అనేక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ అంశంపై ప్రతిపక్ష నాయకులు తరచుగా అంతరాయం కలిగించారు. గందరగోళం కారణంగా, లోక్‌సభ రోజంతా స్తంభించిపోయింది.

## మొదటి పేజి తరువాయి

## తిరుపతిలోని హెూటళ్లకు బాంబు బెదిరింపులు

లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపారు. దీంతో హెూటళ్ల యాజమాన్యాలు తీవ్ర ఆందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. వివరాల్లోకి వెళితే, తిరుపతిలోని కపిలతీర్థం సమీపంలో ఉన్న రెండు హెూటళ్లకు బాంబు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్ అందాయి. ఈ సమాచారం అందుకున్న హెూటళ్ల నిర్వాహకులు అప్రమత్తమై పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆయా హెూటళ్లకు చేరుకున్నారు. అక్కడ తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. అయితే, అక్కడ ఎలాంటి బాంబులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని రోజుల క్రితమే తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యాలయం, రైల్వే స్టేషన్‌కు కూడా ఇలాగే ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అప్పుడు కూడా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పుడు మళ్లీ హెూటళ్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఇది ఆకతాయిల పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై పోలీసులు దృష్టి సారించారు.

## దిత్వా తుఫాన్ ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు

ఈ వాయుగుండం చెన్నై తీరానికి దగ్గరగా.. ఉత్తర దిశగా పయనిస్తోందని తెలిపారు. తుఫాను గంటకు ఐదు కిలోమీటర్ల వేగంతో కదులుతోందని చెప్పుకొచ్చారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. అలాగే ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు. దిత్వా తుఫాను ప్రభావం దృష్ట్యా ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు దిశానిర్దేశం చేశారు.

### విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉంది: మంత్రి గొట్టిపాటి రవికుమార్

దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత జిల్లాల్లో విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఆదుకునేందుకు విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(సోమవారం)ప్రకాశం జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు.

## సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి పని చేస్తున్నామన్న ఉప ముఖ్యమంత్రి

డీ.కే. శివకుమార్ వివరించారు. మీడియా ఒత్తిడి కారణంగానే తాము కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. "మరి మీరు సిద్ధరామయ్యను ఎప్పుడు బ్రేక్‌ఫాస్ట్‌కు ఆహ్వానిస్తున్నారు?" అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, అది తమ ఇద్దరికి సంబంధించిన విషయమని డీ.కే. శివకుమార్ స్పష్టం చేశారు. అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య మూడు రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రిని బ్రేక్‌ఫాస్ట్ చర్చకు ఆహ్వానించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. సిద్ధరామయ్య స్థానంలో డీ.కే. శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి వర్గం కోరుతున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. కర్ణాటక కాంగ్రెస్, ప్రభుత్వంలో రెండు వర్గాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో డీ.కే. శివకుమార్ ఈరోజు స్పందించారు. సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో లేదా ప్రభుత్వంలో సిద్ధరామయ్య గ్రూప్ లేదా డీ.కే. శివకుమార్ గ్రూప్ అంటూ ఏమీ లేవని స్పష్టం చేశారు. మీడియా మాత్రం కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో గ్రూప్‌లు ఉన్నట్లు ప్రచారం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ఒత్తిడి వల్లే తాము ఇటీవల బ్రేక్‌ఫాస్ట్ చర్చలు జరిపామని తెలిపారు. "సిద్ధరామయ్య గ్రూప్, డీ.కే. శివకుమార్ గ్రూప్, మరో గ్రూప్ అంటూ మీడియా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన బ్రేక్‌ఫాస్ట్ చర్చల్లో పార్టీ గురించి మాట్లాడుకున్నాం. దీని గురించి మీడియా ఆలోచించకపోవడం మంచిది" అని డీ.కే. శివకుమార్ అన్నారు.

## మేడారం ఆలయ అభివృద్ధి పనులపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. గద్దెలకు గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు జైలు శిక్ష

జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ (ఏసీసీ) ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై మొత్తం ఆరు కేసులు దాఖలు చేసింది. కాగా, ఇదే తరహా అవినీతి ఆరోపణలపై గత నవంబర్ 27న కూడా మరో కోర్టు హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అటు, అల్లర్ల సందర్భంగా మానవత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు ఇచ్చి వందలాది మరణాలకు కారణమయ్యారన్న కేసులో ఆమెకు మరణశిక్ష విధించడం తెలిసిందే. తాజా తీర్పుపై షేక్ హసీనా కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందించారు. తమపై మోపిన అవినీతి ఆరోపణలన్నీ నిరాధారమైనవని, రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని ఓ ప్రకటనలో ఖండించారు. "మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏసీసీని నియంత్రిస్తోంది. పక్షపాత సాక్ష్యాలతో మమ్మల్ని ఇరికించాలని చూస్తున్నారు. కనీసం మా వాదన వినిపించే అవకాశం కూడా ఇవ్వలేదు" అని వారు ఆరోపించారు. హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ కూడా ఈ కేసులను రాజకీయ కక్ష సాధింపు చర్యలుగా అభివర్ణించింది.

## మేమిద్దం ఒకేలా ఆలోచిస్తాం: సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

గెలిపించి తమ బాధ్యతను పెంచారన్నారు. "సూపర్ సిక్స్ ను కొందరు ఎగతాళి చేశారు. కానీ ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్ చేసి చూపాం. 18 నెలల్లో ఒక్క పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లను ఖర్చు పెట్టాం. దేశంలో ఎవరూ ఈ స్థాయిలో సంక్షేమం ఇవ్వడం లేదు. పొరుగు రాష్ట్రాలు తెలంగాణా, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, యూపీ, గుజరాత్ ఈ స్థాయిలో సంక్షేమం చేయటం లేదు. ఏడాదికి రూ.33 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. 1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నాం. ప్రతీ నెలా 63 లక్షల పైచిలుకు మందికి వివిధ కేటగిరీల్లో పెన్షన్లు ఇస్తున్నాం. పెన్షన్లలో 59 శాతం మహిళలకే ఇస్తున్నాం. అసలు పెన్షన్లు ప్రారంభించిందే ఎన్టీఆర్. దానిని పెంచింది కూడా మా ప్రభుత్వమే." అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## సుస్థిర సేద్యానికి 'జీఈ' వంగడాలు

వాతావరణ మార్పుల వల్ల భూతాపం కట్టుతప్పుతోంది. అతివృష్టి, అనావృష్టి, భూసార క్షయం పెరిగిపోతున్నాయి. ఫలసాయాలూ తగ్గిపోతున్నాయి. ప్రపంచంలో ఎక్కువమందికి ప్రధాన ఆహారమైన వరి కూడా ఈ సమస్యను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పర్యావరణ విపరిణామాలను తట్టుకునేలా సవరించిన జన్యువులతో రెండు కొత్త వరి రకాలను భారత్ ఇటీవల విడుదల చేయడం విశేషం! ప్రపంచ జనాభాలో సగంమందికి ప్రధాన ఆహార ధాన్యం వరి. వర్ధమాన దేశాల్లో వందల కోట్ల మందికి ఆహార భద్రత, ఆదాయాలు, మనుగడ వరితోనే ముడివడి ఉన్నాయి. ఈ క్రమంలో పర్యావరణ మార్పులను నిభాయించే రెండు వరి రకాలను భారత్ ఇటీవల అభివృద్ధి చేసింది. అవి- డీఆర్‌ఆర్ ధన్ 100 (కమల), పూసా డీఎస్టీ రైస్ 1. వీటిలో మొదటిదాన్ని హైదరాబాద్‌లోని భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) అనుబంధ అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ రూపొందించింది. పూసా డీఎస్టీ రైస్ 1ని దిల్లీలోని ఐసీఏఆర్ అభివృద్ధి చేసింది. ఈ అద్భుత శాస్త్రీయ పురోగతి రాబోయే రోజుల్లో సుస్థిర వ్యవసాయానికి, ఆహార భద్రతకు భరోసా ఇస్తుంది.

జీఎం నుంచి జీఈకి

పాత వరి రకాల జన్యువులకు సవరణలు చేసి రూపొందించిన ఈ రెండు వంగడాలు అనావృష్టిని తట్టుకుంటాయి. తక్కువ నీటిని వినియోగించుకుంటూ త్వరగా కోతకొస్తాయి. డీఆర్‌ఆర్ వంగడాన్ని సాంబ మసూరి జన్యువులకు సవరణ చేసి రూపొందించినా, మసూరికన్నా 20 రోజుల ముందే చేతికొచ్చి, 19శాతం ఎక్కువ దిగుబడి ఇస్తుంది. పూసా డీఎస్టీ రకం చవుడు, క్షార భూముల్లోనూ పెరగడమే కాదు, 10 నుంచి 30శాతం ఎక్కువ ఫలసాయం అందిస్తుంది. అందుబాటులో ఉన్న నీటిలో 80శాతం వ్యవసాయానికే వినియోగమయ్యే ఇండియాలో ఈ రెండు వంగడాలు పరిమితంగా నీటిని వాడుకుంటూ 750 కోట్ల క్యూబిక్ మీటర్ల సాగునీటిని ఆదా చేయగలవు. ఈ అపూర్వ వంగడాలకు మూలాధారమైన సాంకేతికత.. జన్యు సవరణ (జీఈ). అది జన్యు మార్పిడి (జీఎం)కి భిన్నమైంది. రైతులు, శాస్త్రజ్ఞులు దశాబ్దాలుగా మంచి లక్షణాలున్న పంటలను ఒకదానితో ఒకటి కలిపి మెరుగైన పంటలను సృష్టిస్తూ వచ్చారు. ఈ ప్రక్రియకు 10 నుంచి 15 ఏళ్లు పడుతుంది. తరవాత జీఎం పంటలొచ్చాయి. వీటి భద్రతపై అనుమానాలూ, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. జీఎంకన్నా జీఈ ఎంతో మెరుగైనది. జీఎంలో రెండు పంటల మధ్య జన్యువులను మార్పిడి చేస్తే జీఈలో ఒకే పంట జన్యువులను సవరించి మెరుగుపరుస్తారు.

## సూపర్ 6 హామీలు అసాధ్యమన్నారు - కానీ సూపర్ సక్సెస్ చేశాం

స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది అని కొనియాడారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించామని అలానే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే అవి అసాధ్యమన్నారని కానీ ఇవాళ సూపర్ సిక్స్?ని సూపర్ సక్సెస్ చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదని తెలిపారు. 5 ఏళ్లలో లక్షా 65 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నామని, ఆ పింఛన్లలో 59 శాతం మహిళలకే అందిస్తున్నామని వివరించారు. ఒకప్పుడు ఒక నెల తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు కానీ ఇప్పుడు 2, 3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించామని అన్నారు. అలానే ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే ఒక సుందర రాజధాని: అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి 2028 నాటికి మొదటి దశ పనులు పూర్తవుతాయని సీఎం చంద్రబాబు తెలిపారు.




ప్రపంచంలోనే ఒక సుందర రాజధాని తయారవుతుందని వెల్లడించారు. రోడ్ల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని అన్నారు. ఒకసారి మరమ్మతులు చేసినా వర్షాల కారణంగా దెబ్బతిన్నాయని జనవరి లోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నానని అన్నారు. రైతులు బాగుండాలి, వారి జీవితాల్లో వెలుగు రావాలని సీఎం ఆకాంక్షించారు. రైతుల ఆదాయం పెంచేందుకు పంచసూత్రాలు అమలు చేస్తున్నామని సమీకృత వ్యవసాయ విధానంతో ఆరోగ్యం, ఆదాయం మెరుగవుతాయని వెల్లడించారు. కొల్లేరు సరస్సు సమస్యకు పరిష్కారం: డ్రోన్ల ద్వారా పంటలకు మందుల పిచికారి చేయవచ్చని, అలానే పంటలకు ఆశించిన తెగుళ్లను గుర్తించవచ్చని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళలను ప్రోత్సహిస్తామని, రాయితీలు ఇస్తామని స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట ఇచ్చామని అలానే దాన్ని చేసి చూపుతున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్‌మేళాలు పెడుతున్నామని వివరించారు. జిల్లాలో పరిశ్రమలు రావాలి కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలని సీఎం తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కొల్లేరు సరస్సు సమస్యకు పరిష్కారం చూపుతామని అలానే 2027కి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండేవాళ్లను గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందదు

మొదటి పేజి తరువాయి

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో మాట్లాడారు. పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు : పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్ల పాటు నిర్లక్ష్యం చేశారని, ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నాయకుడు కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావొస్తుందని రేవంత్ గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని, పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని వెల్లడించారు. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం : ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామని అన్నారు. నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకంపై కేసులు వేసి అడ్డుకున్నారని ఆరోపించారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకు వచ్చామని, పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా, ఇక్కడి నేలకు నీళ్లు అందలేదని, మాయగాళ్ల మాటలు విని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని సూచించారు. ఎంత డబ్బు ఖర్చయినా సరే మక్తల్- నారాయణపేట ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ చేశారు. ఐఐటీ మంజూరు : ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌ను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నామని సీఎం తెలిపారు. వలసలు పోవటం వల్ల పాలమూరు జిల్లా బిడ్డలు విద్యకు దూరమయ్యారని అన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజురు చేశామని, ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఐఐటీ మంజూరు చేసుకున్నామని, పాలమూరు యూనివర్సిటీకి అడిగిన కోర్సులన్నీ మంజూరు చేశామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ : ఒకప్పుడు మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నీ ఛార్జీలకు ఇబ్బంది పడేవారని అన్నారు. ఛార్జీ డబ్బుల కోసం భర్త మీద, పిల్లల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఉండేదని, మహిళలు ఉచితంగా బస్సుల్లో తిరుగుతుంటే కొందరు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. మహిళలు బస్సుల్లో ఉచితంగా తిరగటమే కాదు బస్సులకు యజమానులు అయ్యారని అన్నారు. పొదుపు సంఘాల మహిళలు పెట్రోలు బంక్‌లకు యజమానులు అయ్యారని, ధనవంతులు తిన్నట్టే పేదలు కూడా సన్నబియ్యం తినాలని భావించామని చెప్పారు. హైటెక్ సిటీలో 150 క్యాంటీన్లను మహిళా సంఘాలకు కేటాయించామని, పేదలందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, 35 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ



వర్గీకరణ సమస్య పరిష్కారమైందమని వివరించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన : నారాయణపేట, వనపర్తి జిల్లాల పర్యటనలో భాగంగా ముందుగా మక్తల్‌లో రూ.200 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మక్తల్ – నారాయణపేట మధ్య 4 లైన్ల రోడ్డు నిర్మాణానికి, మక్తల్‌లో క్రీడాభవనం, ఇతర అభివృద్ధి పనులకు మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. వనపర్తి జిల్లాలో రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు, జూరాల దిగువన రూ.121.92 కోట్లతో హైలెవెల్ వంతెన నిర్మాణానికి, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

## ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? ..

మొదటి పేజి తరువాయి

వీరన్న ఆత్మహత్యే నిదర్శనమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. వీరన్న బలవన్మరణం అత్యంత బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు ఇంది నిదర్శనమని చెప్పారు. వీరన్నది ఆత్మహత్య కాదని, ప్రభుత్వం చేసిన హత్య అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక బతుకులు భారమైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెల్లడించారు. కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని బాండ్లు రాసిచ్చారని, అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేయడం దుర్మార్గమని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'కౌలు రైతులకు రైతుభరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం. వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ.15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారు. సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా? ఇచ్చిన హామీ



ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.. మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి ఎవరూ అధైర్యపడకండి' అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

### వందేమాతరం పై పార్లమెంట్ లో చర్చ..

సమావేశానికి ముందు, ప్రధాని మోదీ ప్రతిపక్ష నాయకులను సహకరించాలని, ఉభయ సభలు సజావుగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీలతో ఏకాభిప్రాయం సాధించడానికి, సభ సజావుగా సాగేలా చూసేందుకు ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి 36 రాజకీయ పార్టీల నుంచి 50 మంది నాయకులు హాజరయ్యారు. శీతాకాల సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వారం పార్లమెంటు ప్రత్యేక చర్చను నిర్వహించనుంది. ఈ చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా మాట్లాడే అవకాశం ఉంది. ఈ వారం గురువారం లేదా శుక్రవారం లోక్‌సభలో 10 గంటల సమయంతో ఈ చర్చ జరుగుతుంది. స్వాతంత్ర్య పోరాటంలోని ఈ స్ఫూర్తిదాయక గీతం చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను హైలైట్ చేసే ఈ ప్రత్యేక చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారు. నవంబర్ 30న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో, లోక్‌సభ, రాజ్యసభ వ్యాపార సలహా కమిటీల సమావేశాలలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాజ్యసభలో కూడా పాలక పార్టీల సభ్యులు దీని కోసం గట్టిగా వాదించారు. ప్రభుత్వం అన్ని పార్టీలను పాల్గొనమని ఆహ్వానించింది, దీనిని జాతీయ ఐక్యతకు చిహ్నంగా పేర్కొంది. వందేమాతరం ను 1950 లో భారత గణతంత్రం జాతీయ గీతంగా స్వీకరించారు. దీనిని 1870 లలో బంకిం చంద్ర ఛటర్జీ సంస్కృతీకరించిన బెంగాలీలో రాశారు. ఈ గీతం 1882 లో మొదట ప్రచురితమైన బంకిం చంద్ర ఛటర్జీ బెంగాలీ నవల ఆనందమఠ్ లో భాగం. ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది.

## ఓటమిని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదు- చట్టసభల్లో డ్రామాలొద్దు

పార్లమెంట్ సమావేశాలకు ముందు మాట్లాడిన ప్రధాని మోదీ- రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి నిర్మాణాత్మక చర్చ జరపాలని వెల్లడి

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. భేదాభిప్రాయాలన్నీ పక్కన పెట్టి పార్లమెంటు శీతాకాల సమావేశాలను విజయవంతం చేయాలని విపక్ష పార్టీలకు ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఉపయోగపడే బలమైన విధానాలు, చట్టాలు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు సహకరించాలని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు దేశ ప్రజలను ఉద్దేశించి ఈమేరకు ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తరహాలో ఈ సెషన్ వృధా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతిపక్షాలకు ప్రధాని సూచించారు. నాటకాలు ఆడే అవకాశం సదా ఉంటుందని, ఎవరికైనా డ్రామాలు వేయాలని ఉంటే వేయొచ్చని మోదీ వ్యాఖ్యానించారు. కానీ పార్లమెంటులో ఆడాల్సింది డ్రామా కాదని, ఇది డెలివరీ జరగాల్సిన చోటు అని పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల్లో ఓడిపోయామనే బాధలో కొన్ని పార్టీలు ఇప్పటికే చాలా విమర్శలు చేశాయని, పార్లమెంటు సెషన్‌లో వాళ్ల నినాదాలకు కాకుండా విధాన రూపకల్పనకే ప్రాధాన్యత ఉంటుందని మోదీ తేల్చి చెప్పారు.

### ఓటమిపై ఫ్రస్ట్రేషన్‌ను, గెలుపుపై అహంభావాన్ని ప్రదర్శించొద్దు

'దేశ ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనకర చర్చకు తావు ఇచ్చేలా వ్యవహరించాలని నేను విపక్ష పార్టీలను కోరుతున్నాను. రాజకీయాల్లో నెగెటివిటీ పనిచేసే అవకాశాలు ఉంటాయి. కానీ అంతిమంగా దేశ నిర్మాణం కోసం పాజిటివ్ థింకింగ్ అవసరం. నెగెటివిటీని పక్కన పెట్టి, దేశ నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలి. సరైన, సముచితమైన, సందర్భోచిత అంశాలనే పార్లమెంటు సెషన్‌లో విపక్షాలు ప్రస్తావించాలి. బిహార్ ఎన్నికల్లో ఓటమితో అలుముకున్న ఫ్రస్ట్రేషన్‌ను బయటపెట్టే యుద్ధ భూమిగానో, గెలుపుతో ఏర్పడిన అహంభావాన్ని ప్రదర్శించే వేదికగానో పార్లమెంటును మార్చొద్దు. బిహార్ ఎన్నికలు జరిగి చాలా రోజులైనా, కొన్ని పార్టీలు ఇంకా ఆ ఎఫెక్ట్ నుంచి బయటికి వచ్చినట్టు కనిపించడం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.



### 'రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి'

'భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో అధికార, విపక్షాలు కీలక పాత్ర పోషించాలి. రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు అందరూ రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి. వికసిత భారత్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కొత్త ఎత్తులను చూస్తోంది. వికసిత భారత్ సాకారానికి విపక్షాలు చేయూత ఇవ్వాలి. జాతీయ స్థాయి అంశాలు, చట్టసభల ప్రధాన వ్యవహారాలు, ఆర్థిక విధానాల రూపకల్పనపై జరిగే చర్చల్లో భాగం కావాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### పార్లమెంటులో అంశాలను లేవనెత్తడం డ్రామా కాదు : ప్రియాంకాగాంధీ

డ్రామాలొద్దు, డెలివరీ కావాలంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. పార్లమెంటులో వివిధ రకాల అంశాలను విపక్షాలు లేవనెత్తడం, వాటిపై చర్చలు జరపడం డ్రామా కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరులో ఒక భాగమన్నారు. ప్రజలకు అవసరమైన, ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో చర్చించకపోవడమే ఒక డ్రామా అని ప్రియాంక కామెంట్ చేశారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్), తీవ్ర వాయు కాలుష్యం వంటి వాటిపై పార్లమెంటులో తప్పకుండా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇవన్నీ అత్యవసరంగా పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలని పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం (డిసెంబరు 1) నుంచి డిసెంబరు 19 వరకు జరుగుతాయి. సోమవారం రోజు ఎస్ఐఆర్ అంశాన్ని రాజ్యసభ, లోక్‌సభల్లో లేవనెత్తాలని విపక్ష ఇండియా కూటమి నిర్ణయించింది. దీనిపై చర్చకు పట్టుపట్టాలని తీర్మానించుకున్నాయి.

# కోట గుళ్ళు దేవాలయానికి వెండి తీర్థ గంగాళం వితరణ





**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు దేవాలయానికి గోదావరిఖనికి చెందిన మడ్డికవిత, భూమేష్ గౌడ్ దంపతులు స్వామివారికి రూ. 15 వేలతో వెండి తీర్థ గంగాళాన్నీ బహుకరించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి తీర్థ గంగాళాన్నీ అందజేసిన భూమేష్, కవిత దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# రాజ్యాధికారంతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఆంక్షలు, లింగ వివక్షలు ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగిన ధీర వనిత ఈశ్వరి బాయి అని మాజీ మంత్రి గీతా రెడ్డి కొనియాడారు. ఈశ్వరీ బాయి 107 వ జయంతి కార్యక్రమాన్ని కంటోన్మెంట్ లో ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె విగ్రహనికి పూల మాలలువేసి నివాళ్ళు అర్పించారు. 100 ఏళ్ళ క్రితమే బాలికల హక్కుల కోసం పోరాటం చేశారని కొనియాడారు. బాలిక విద్యను ప్రోత్సహించి తనను విదేశాల్లో చదివించి వైద్యురాలిగా చేశారని వెల్లడించారు. ఇక మహిళలు సైతం రాజకీయాల్లో రానించాలని,తానే స్వయంగా రాజకీయ ప్రవేశం చేసి కౌన్సిలర్ గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రజాసేవా చేశారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సావిత్రి బాయి పూలే సేవాభావం ఈశ్వరి బాయిని ప్రభావితం చేసిందని, వారి స్ఫూర్తితోనే బాలల హక్కులు, బాలిక విద్య కోసం ఈశ్వరి బాయి కృషి చేశారని గుర్తు చేశారు. రాజ్యాధికారంతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్న బీ ఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రతినిధిగా ఎదిగారని పేర్కొన్నారు.మహిళ,బాలల సంక్షేమ కమిషన్ చైర్ పర్సన్ గా ఈశ్వరి బాయి పనిచెసిన సమయంలోనే బాలికలకు ఉచిత విద్య అందించే చట్టాన్ని రూపొందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్,డాక్టర్ రామ చంద్రారెడ్డి, కే డి వకిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గీతా నర్సింగ్ హెూమ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి అని పరకాల ఎమ్మెల్యే రేవూరి..!





**అక్షర విజేత: హన్మకొండ/సంగెం :** సోమవారం సంగెం మండలం బాలు నాయక్ తండా గ్రామం నుండి బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ తిరుపతి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బానోతు శ్రీను, బానోతు బాలు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని, పాత కొత్త తేడా లేకుండా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డా ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో బానోతు వీరు, బానోతు రాజు, బుజేందర్, వెంకటేష్, గోపి, బద్రు, మోహన్ దాదాపు 30 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్బంగా గరిడేపల్లిలో అవగాహన ర్యాలీ



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని "అడ్డంకులను అధిగమిద్దాం %-% ఎయిడ్స్ ప్రతిస్పందననీ మారుద్దాం" అన్న నినాదంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ వైభవంగా నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాల్గొన్న వారందరూ ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎన్. అంజయ్య గౌడ్ మాట్లాడుతూ, ఎయిడ్స్ అనేది అంటుకునే వ్యాధి కాదని, అది అంటించుకునే వ్యాధి అని స్పష్టం చేశారు. సురక్షితం కాని లైంగిక సంబంధాలు, సురక్షితం కాని రక్త మార్పిడి వలన హెచ్ ఐ వి సోకుతుందని చెప్పారు. ఎయిడ్స్ వ్యాధినే ద్వేషించాలి కానీ, ఎయిడ్స్ బాధితులను కాదు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హెచ్ఐవి బారినపడిన వారు ఏ ఆర్ టి సెంటర్‌లో లభించే మందులను నియమితంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించవచ్చని తెలిపారు. రక్తపరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని గుర్తుచేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ డాక్టర్ అభిలాష్, సూపర్వైజర్ వెంకటరమణ, సెక్రటరీ నాగేశ్వరరావు, ఏఎన్ఎమ్స్ కవిత, విజయ, అంజలి, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు అంజమ్మ, జయమ్మ, ఉపేంద్ర, అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి

## భీమిరెడ్డి త్యాగాలను ఆదర్శాలను భవిష్యత్తు తరాలకు అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ కి ఎం సి పి ఐ యు నాయకుల వినతి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది :** పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంగా వీర తెలంగాణ సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో జన్మించి ఆ పోరాట చరిత్రకు సాక్షిగా నిలబడ్డ ఆయన పేరు సూర్యాపేట జిల్లాకు పెట్టాలని ఎం సి పి ఐ యు జిల్లా నాయకత్వం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ బి ఎన్ గ పాతికేళ్ల పార్లమెంటరీ ఉద్యమ సారధిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీతగా ,గోదావరి తాగునీరు, సాగునీరు, పేద ప్రజలకు అందించాలని పోరాటాలు నిర్వహించి కాలువను తీసుకొచ్చి నీళ్లతో నేడు రైతుల పంటపొలాలను సస్యశ్యామలంగా అందించిన గొప్ప



మహనీయుడు భీమిరెడ్డి అని అన్నారు.తాను పుట్టింది అగ్రకులంలో అయినప్పటికీ సామాజిక న్యాయం పేరుతో అణగారిన కులాలు అట్టడుగు వర్గాలు రాజ్యాధికారంలోకి రావాలనీ 1997 డిసెంబర్ రెండో తారీఖున అన్ని కులాలను ఐక్యం చేసి సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లక్ష మందితో సామాజిక న్యాయ సభ జరిపిన చరిత్ర భీమిరెడ్డి దేనని తెలిపారు.వారి చరిత్రను వారు చేసిన



త్యాగాలను రాజకీయ విలువలను ఆదర్శాలను ముందు తరాలకు అందించే విధంగా ప్రభుత్వం ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నలుగురి రమేష్ సూర్యాపేట పట్టణ కార్యదర్శి నక్క శ్రీనివాస్ నాయకులు శ్రీ రామోజీ ఉమేష్ లింగంపల్లి ఓంకార్ కందుకూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గీతాజయంతి - శౌర్య దినోత్సవ వేడుకలు"



## భగవద్గీతని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి, ప్రత్యేక సంస్కృత విభాగాన్ని విద్యాశాఖలో ఏర్పాటు చేయాలి - విశ్వహిందూ పరిషత్

## యువత హిందూ ధర్మపరిరక్షకులుగా నిలవాలి - మోహనకృష్ణ భార్గవ

**అక్షరవిజేత,జనగామ :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక గ్రెయిన్ మార్కెట్, శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయంలో భగవత్ 'గీతా జయంతి - శౌర్య దినోత్సవ' వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు పాల్గొని శ్రీ కృష్ణుడి విగ్రహానికి ఆరాధనలు జరిపారు. దేవాలయ అర్చకులు పిట్టల రాములు స్వామి మహానీరాజనం, మహా మంత్రపుష్పం, పుష్పార్చనలు జరిపారు. అనంతరం భక్తులందరూ కలిసి భగవద్గీత పఠనం చేసారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పాల్గొని ప్రసంగించి భగవద్గీత ప్రాముఖ్యతను తెలిపారు. యువత





హిందూ ధర్మ పరిరక్షకులుగా నిలవాలని సంకల్పం, ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ భగవద్గీత సకల వేద సారమని దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థం సాక్షాత్ నారాయణుడు శ్రీకృష్ణ పరమాత్మగా అవతరించి మానవాళికి ధర్మాన్ని, గీతను బోధించి గీతాచార్యుడుగా నిలిచాడని అన్నారు. జీవి పుట్టుక నుండి మరణం వరకు ప్రతీ సందేహానికి సమాధానం గీత అందించే అనంత జ్ఞాన భాండాగారమని అన్నారు. భగవద్గీత ప్రతీ గృహంలో తప్పక ఉండాలని, అలంకార ప్రాయం కాకుండా చదివి జీవితాన్ని సన్మార్గంలో నడవాలి అన్నారు. పాఠ్యపుస్తకాల్లో భగవద్గీతను చేర్చాలని, విద్యాలయాల్లో ప్రత్యేక సంస్కృత విభాగాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. నిరంతరం హిందూ ధర్మం మీద, దేవాలయాల మీద దాడులు జరుగుతున్నాయని, కురుక్షేత్ర యుద్ధంలో ధర్మం ఏ విధంగా



అయితే విజయం సాధించిందో, అదే విధంగా నేడు హిందువులు సంఘటితమై ధర్మ పోరాటాన్ని జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ చిలువేరు హర్షవర్ధన్, కుందారపు బైరునాథ్, శివరామ్, సనత్ మరియు ఆలయకమిటీ సభ్యులు మాడిశెట్టి రవి, వెంకన్న, కందుకూరి కైలాసం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అద్దె షట్టర్ ద్వారా దుకాణంలో చొరబడిన దొంగలు పట్టుబడి

**అక్షర విజేత, దుండిగల్ :-** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో అదనపు డీసీపీ పపురుషోత్తం యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బౌరంపేటలో గత నెల 07/11/2025న సోమేశ్వర జ్యువెలర్స్ షాప్‌లో జరిగిన భారీ దొంగతనాన్ని పోలీసులు ఛేదించిన విషయాన్ని వివరించారు.జ్యువెలరీ షాపు పక్కనున్న షట్టర్‌ను అద్దెకు తీసుకున్న నిందితులు, రాత్రికి రాత్రి షాపు గోడకు కన్నం పెట్టి లోపలికి చేరుకున్నారు. అక్కడ నుంచి 15 కిలోల వెండి ఆభరణాలను అపహరించి పరారయ్యారు. నిందితుల గుర్తింపు అరెస్టులు, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర ఆధారాల ఆధారంగా రాజస్థాన్‌కు చెందిన ఆరుగురు ఈ దొంగతనంలో ప్రమేయమున్నట్టు పోలీసులు గుర్తించారు. మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సినిమా తరహాలో జరిగిన ఆపరేషన్‌లో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మొత్తం 15 కిలోల వెండి బొల్లోరో వాహనం, క్రోబార్ స్వాధీనం చేసుకున్నారు.ఇంకా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అదుపులోకి




తీసుకుంటామని అదనపు డీసీపీ తెలిపారు.ఆపరేషన్‌లో రిస్క్ పోలీసుల ధైర్యాన్ని ప్రశంసించిన డీసీపీ పురుషోత్తం. రాజస్థాన్ రాష్ట్రంలోని నార్త్ ఏరియాలో కొన్ని ప్రాంతాల్లో నిందితులు మారణాయుధాలను కలిగి ఉండే అవకాశం ఉండటం, స్థానికులు పోలీసులకు సహకరించని పరిస్థితుల్లో కూడా దుండిగల్ పోలీసులు చాకచక్యంగా పనిచేసి నిందితులను పట్టుకోవడం గర్వించదగ్గ విషయం అని డీసీపీ పురుషోత్తం యాదవ్ పేర్కొన్నారు.స్థానిక ప్రజల సహకారంతో



ఇలాంటి నేరాలను త్వరితగతిన ఛేదించడం సాధ్యమవుతుందని, పోలీసులు క్రిమినల్ నెట్‌వర్క్‌లపై నిరంతరం నిఘా కొనసాగిస్తారని తెలిపారు.ఈ కారిక్రమంలో పోలీస్ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు ప్రజలకు హెచ్చరిక కిరాయిదారులకు షాప్ లేదా షట్టర్ ఇవ్వడానికి ముందు తప్పనిసరిగా వారి ఐడీ ప్రూఫ్,స్థిర చిరునామా,నేపథ్య వివరాలు పరిశీలించాలి అని పోలీసులు విజ్ఞప్తి చేశారు

# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ ప్రారంభించిన - మాజీ ఎంపీ నామ







## దేశంలో తొలి సారిగా టన్ను చెరుకు సరఫరా చేసిన రైతుకు అరకిలో పంచదార ఉచితం.

## రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు - రైతన్నలకు అండగా ఉంటా - మాజీ ఎంపీ నామ

**అక్షర విజేత ఖమ్మం:-** నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం గ్రామం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025%-%26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తూన్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు. రైతు సోదరులందరూ



చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులుతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

# మార్చి 2026 నాటికి అభివృద్ధి పనులు పూర్తి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి.

ఖమ్మం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:-** మార్చి 2026 నాటికి ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఖమ్మం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై మీడియా సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ** గత ఏడాది మున్నేరు వరదల వల్ల వేలాది ప్రజలు ఇబ్బంది పడ్డారని, ప్రతి సంవత్సరం వరదల కారణంగా ఖమ్మం నగరంలో 10 డివిజన్ల ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అడ్డంకిగా మారిన భూసేకరణ సమస్య, భూ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ నిర్దిష్ట గడువు మార్చి 2026 లోగా పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. ఎస్టీపి నిర్మాణం, కేబుల్ బ్రిడ్జ్ దగ్గర రోడ్డు వెడల్పు పనులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, 10 రోజులలో భూములు సంబంధిత ఏజెన్సీలకు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, హైదరాబాద్ లోని దుర్గం చెరువు, కరీంనగర్ లోని మానేరు నదిపై కేబుల్ బ్రిడ్జి లను తన హయాం లోనే మంజూరు చేశానని, నేడు ఖమ్మంలో మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, మిగిలిన రెండు బ్రిడ్జిల కంటే మున్నేరు కేబుల్ బ్రిడ్జి పెద్దదని అన్నారు. కేబుల్ బ్రిడ్జి వద్ద పర్యాటకంగా కూడా అభివృద్ధి జరిగేలా టూరిజం ప్యాకేజీ ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. ప్రపంచంలోనే బెస్ట్ గా ఉండే విధంగా కేబుల్ బ్రిడ్జి వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బాలపేట, బల్లేపల్లి, ఖానాపురం చెరువుల నుంచి వర్షాకాలం వరద నీరు అధికంగా వస్తుందని, దీని నియంత్రణకు 200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టామని అన్నారు. 10 రోజులలో ఎస్టిపి నిర్మాణ పాయింట్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 2026 నాటికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం మణిహారంగా ఉండేలా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు.



డిసెంబర్ 2న కొత్తగూడెం జిల్లాలో జరగనున్న సీఎం టూర్ విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఉంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికంగా ఖనిజాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేదని, ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పంపిన ప్రతిపాదన ఆమోదించిన సీఎం కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయానికి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం జరిగిందని, దీనినీ సీఎం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యువ కౌలు రైతు వీరన్న ఆత్మహత్య బాధాకరం

ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి

మరోసారి రైతులు ఆత్మహత్య కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి

బానోత్ బద్రునాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లాలోని నేలకొండపల్లి మండలం లో గల శంకరగిరి తండాలో కౌలు రైతు బానోతు వీరన్న తాను పండించిన పంటలకు మద్దతు ధరలు లభించని స్థితి, అప్పులు పెరుకుపోయిన దుస్థితి నేపథ్యంలో యువ కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ సోమవారం ఒక ప్రకటనలో వేడుకొన్నారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యలని ఆరోపించారు. సినిమా నిర్మాతలు లాస్ కాకూడదనే వంద రూపాయల టికెట్లను వేయి రూపాయలకు అనుమతించే ప్రభుత్వాలు , రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో విఫలం కావడం సిగ్గుచేటు అన్నారు. 10 ఎకరాల కౌలు , 15 లక్షల రూపాయల అప్పు , వేసిన మిర్చి ,పత్తి , చెరుకు పంటలకు మద్దతు ధర రాకుండా పోయిన నేపథ్యం , అప్పులు ఎలా చెల్లించాలని మనోవేదన వెరసి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించాయని అన్నారు. ఇలాంటి ఆత్మహత్యల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలని , మరోసారి ఇటువంటి జరగకుండా ఆత్మహత్యలు నిరోధించాలని కోరారు. ప్రతిసారి ఇటువంటి ఆత్మహత్యలకు రైతులు పాల్పడటం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదని హితవు పలికారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన విధంగానే కాంగ్రెస్ పాలనలో కూడా ఆత్మహత్యలకు పాల్పడటం దారుణం అన్నారు. పార్టీలకతీతంగా , రాజకీయాలకతీతంగా ఇలాంటి సంఘటనలు జరగకుండా సభ్య సమాజం ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలాగే కొనసాగితే జరగబోయే పరిణామాలకు ఫలితం అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ వెంటనే ఆత్మహత్యకు పాల్పడిన యువ కౌలు రైతు వీరన్న కుటుంబాన్ని ఆదుకోవాలని , పంటకు పెట్టుబడి సహాయం కల్పించడంతోపాటు పంట నష్టపోయిన వెంటనే పంట నష్టపరిహారాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కల్తీ విత్తనాల పట్ల ప్రభుత్వం అధికారులు కఠినంగా వ్యవహరించాలని , అదేవిధంగా కల్తీ విత్తనాల వల్ల పంట నష్టపోయిన రైతులకు , ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆదుకోవాలని కోరారు.

# సమన్వయంతో పనిచేయండి

డీసీసీ అధ్యక్షుడికి మంత్రి పొంగులేటి పిలుపు.







**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ... వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

ద్యాచారం గ్రామ సర్పంచికి నామినేషన్ దాఖలు చేసిన పట్లోళ్ల అరుణ బసవరాజ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశమని పట్లోళ్ల అరుణ బసవరాజ్ అన్నారు. సోమవారం పట్లోళ్ల అరుణ బసవరాజ్ ద్యాచారం గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ద్యాచారం గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తానని, సీసీ రోడ్లు వేయిస్తానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ చేస్తానని అన్నారు.

# నాలా ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 7వ వార్డు సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఎన్. సరిత సోమవారం కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ అర్వింద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్ని కామెలా ప్రాంతంలో జరుగుతున్న నాలా ఆక్రమణ మీద వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే ఆలయం సమీపంలో, అలాగే కాలనీలోకి ప్రవేశించే రోడ్డుపై ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్న వైన్స్ షాప్‌ను స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని అనుమతులు ఇవ్వకుండా చూడాలని సీఈఓకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని, వార్డు 7 అభివృద్ధి తన ధ్యేయమని తెలిపారు. ఈ సమావేశంలో అన్ను, శ్రవణ్, చంటి పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తా

గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

ద్యాచారం గ్రామ సర్పంచికి నామినేషన్ దాఖలు చేసిన తాడిశెట్టి శైలజ చంద్రశేఖర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని,ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశమని తాడిశెట్టి శైలజ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం తాడిశెట్టి శైలజ చంద్రశేఖర్ ద్యాచారం గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ద్యాచారం గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తానని, సీసీ రోడ్లు వేయిస్తానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ చేస్తానని అన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు.

# గ్రామ తోరణం నిర్మిస్తాం

గ్రామంలోనే ప్రాథమిక విద్య

నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తాం

గోధంగూడ సర్పంచ్ అభ్యర్థి నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గోధంగూడ గ్రామానికి గ్రామ తోరణాన్ని నిర్మిస్తామని సర్పంచ్ అభ్యర్థి నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని గోధంగూడ గ్రామానికి చెందిన నస్కంటి స్వర్ణలత మహిపాల్ రెడ్డి జైదుపల్లి క్లస్టర్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదంగూడ గ్రామ సర్పంచ్ పదవి ఎస్సి రిజర్వేషన్ వచ్చిందన్నారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు స్టూడెంట్స్ ను గ్రామంలోనే చదివించేలా అవగాహన కల్పిస్తాను గ్రామంలో ప్రతి ఏటా వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించేందుకు కృషి చేస్తాను. గ్రామం భద్రతాపరంగా ఉంచేందుకు నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రథమ చికిత్స కోసం హెల్త్ కేర్, ఉచితంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఏ స్వార్థం లేకుండా, ప్రజలకు సేవ చేయడం, గ్రామ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, భద్రత, మహిళా%-%యువత%-%వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# సొంత గూటికి చేరిన మోహన్ నాయక్

కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం ఉప్పు గడ్డ తండా గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ నాయకుడు మోహన్ నాయక్ తిరిగి సొంతగూటికి చేరుకున్నారు మండల నాయకుల గ్రామస్తుల సమక్షన కాంగ్రెస్ పార్టీలో చేరారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను దృశ్య ప్రజాపాలనకు ఆకర్షితులై తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని స్వతహాగా తెలిపారు, స్థానిక సంస్థలో సర్పంచ్ అభ్యర్థి గెలిపే దిశగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్, పాండు నాయక్, దశ్రు నాయక్,ఆదివాసి కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బంచిలాల్ నాయక్,రాజ్ కుమార్ నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్,మున్నా నాయక్, భాస్కర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనరు,

# డిసెంబర్ 6న దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్మారక సభ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ కారుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా బిఆర్ అంబేద్కర్ ఈ నెల 6న, వర్ధంతి సందర్భంగా దళిత బహుజన అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడిని స్మరించుకోవడానికి ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఈ నెల 6న, దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్మారక సభ నిర్వహించడం జరుగుతుంది, స్మారక సభ కార్యక్రమానికి జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు మేధావులు హాజరు కానున్నారని అన్నారు, సామాన్యుడికి రాజ్యాంగం ఎలా ఉపయోగ పడుతుందో వివరిస్తూ రాజకీయ అధికారం రాజ్యాంగాన్ని ఎలా ఉపయోగించాలో పల్లె పల్లె కు రాజ్యాంగ ఫలాలు అందేలా అందరినీ చైతన్య పరుస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా మహనీయుడి స్మారక సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి మాజీ ప్రజా ప్రతినిధులు, మేధావులు, అంబేద్కరిస్టులు, విద్యార్థులు, దళిత బహుజన ప్రజా సంఘాల అధ్యక్షులు, నాయకులు, విద్యార్థులు, యువజన నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు,ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జేఏసీ మండల కన్వీనర్ మామిడి విజయ్, బహుజన ఉద్యమ కారుడు ఏనుగుల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతనమద్యందుకాణాన్ని ప్రారంభించిన రాం రెడ్డి గోపాల రెడ్డి



**అక్షర విజేత కామేపల్లి :-** ఇటీవల ఎక్సైజ్ వారు డ్రా ద్వారా మద్యం దుకాణాలను కేటాయించడం తెలిసిందే. కామేపల్లి క్రాస్ రోడ్ లో గల మద్యం దుకాణానికి కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బాధావత్ నాగరాజు ఎంపికయ్యారు. డిసెంబర్ ఒకటో తారీకు నుండి కొత్తగా మద్యం దుకాణాలను ప్రారంభించే నేపథ్యంలో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కత్తిరించి మద్యం దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం రా%శీ% రెడ్డి మాట్లాడుతూ మద్యం దుకాణాలను ప్రశాంతంగా నడుపుకోవాలని, మద్యం సేవించిన వారు కొద్దిగా ఇబ్బంది పెట్టినప్పటికీ దుకాణ యజమాని సహనంతో ఉండాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, తోటకూరి శివయ్య, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, చిత్తారు సింహాద్రి యాదవ్ లోడిగ వెంకన్న యాదవ్ అంతోటి అచ్చయ్య, రాం రెడ్డి జగన్నాథరెడ్డి, గబ్రు నాయక్, బొడ్డు లక్ష్మీనారాయణ, బానోతు నరసింహా నాయక్ మేకపోతుల మహేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల మల్లికార్జునరావు ఎస్.కె రబ్బానీ పాషా%ష% ధరావత్ లాలు, చింటూ, ఆలోత్ శివ, మోహన్, ముత్త బోయిన రామ్మూర్తి చల్ల మల్లయ్య, అరిపిన్ని అశోక్,బట్టు శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అద్దె గదుల బకాయిలు నిర్ణీత గడువులోపు చెల్లించాలి పరకాల ఎమ్మెల్యే ..!





**అక్షర విజేత: హన్మకొండ/పరకాల :** సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మున్సిపల్ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీకి సంబంధించిన అద్దె గదుల బకాయి దారులు నిర్ణీత గడువులోపు చెల్లించాలని అన్నారు. అలాగే చెల్లించవలసిన బకాయి 4 విడతల్లో చెల్లింపు చేయుటకు అవకాశం కల్పించామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, టిపిఓ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో బాలుడి మరణంపై కడియం వెంకట్ రెడ్డి పరామర్శ



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి (మండల కేంద్రం): బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందిన బాలుడు తేజ సాత్విక్ కుటుంబాన్ని హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కడియం వెంకట్ రెడ్డి సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా మహమ్మద్, మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు హస్గర్, సర్పంచ్ అభ్యర్థి పెండెం ధనయ్య, గరిడేపల్లి మండల అక్షర విజేత రిపోర్టర్ పెండెం సుందరయ్య, పెండెం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

గ్రామ అభివృద్ధి ముఖ్యం

సర్పంచ్ అభ్యర్థులు షాబాద్ నాగిరెడ్డి, షాబాద్ అలవేలు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశమని షాబాద్ నాగిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి, షాబాద్ అలవేలు భర్త నాగిరెడ్డి అన్నారు. సోమవారం జైదు పల్లి గ్రామ సర్పంచ్ గా షాబాద్ నాగిరెడ్డి, షాబాద్ అలవేలు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తానని, సీసీ రోడ్లు వేయిస్తానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ చేస్తానని అన్నారు.

# గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తాం

సర్పంచ్ అభ్యర్థులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, పట్లోళ్ల మౌనిక





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని సర్పంచ్ అభ్యర్థులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, పట్లోళ్ల మౌనిక అన్నారు. సోమవారం జైదు పల్లి గ్రామ సర్పంచ్ గా పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, పట్లోళ్ల మౌనిక భర్త శ్రీకాంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే సీసీ రోడ్లు వేయిస్తానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ చేస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, అర్హులకు పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు ఇప్పిస్తామని, గతంలో ఇచ్చిన భూములకు అటవీశాఖ వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తాం

అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉంటా

గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ అభ్యర్థి జూకంటి సరళ మధుసూదన్ రెడ్డి




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి జూకంటి సరళ మధుసూదన్ రెడ్డి అన్నారు. గ్రామ ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన మానవతా దృక్పథంతో ఆలోచించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల గొట్టిముక్కల క్లస్టర్లో సర్పంచ్ అభ్యర్థిగా జూకంటి సహదేవరెడ్డితో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణం, సైడ్ డ్రైనేజీలు, వీధి లైట్లు, తాగునీరు వంటి వసతులు కల్పిస్తానని స్పష్టం చేశారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారిలో ఒకరిగా మసులుకుంటానని చెప్పారు.

## పాంబండ గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక.!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల పరిధిలోని పాంబండ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువకులు కాంగ్రెస్ పార్టీలోకి సోమవారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో తాటికొండ నవీన్ గౌడ్, మరియు అతని మిత్రులు సుంక మహేష్, గుమ్ముల భాస్కర్, కుమ్మరి రమేష్, నిజ్జనభూపాల్, గుమ్ముల దశరథ్, లింగరాజు, తూప్రాన్ అనిల్,కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం కోసం కలసికట్టుగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,పాంబండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్క మల్ల మైసయ్య యాదవ్, మన్నె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ పనులను పరిశీలించిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** శరవేగంగా రోడ్ల విస్తరణ, అలంకరణ, విద్యుత్ పనులు శాఖాధికారుల మధ్య సమన్వయం- నిరంతరం కేఎల్ఆర్ , పర్యవేక్షణ, తెలంగాణ రైజింగ్ -2025 భాగంగా డిసెంబర్ 8,9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ పనులను మరోసారి పరిశీలించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రోడ్లు విస్తరణ, మరమ్మతులను ఆసాంతం కలియదిరిగారు. అనంతరం మీరా?న్ పేటలో 100 ఎకరాల్లో జరుగుతున్న పగోడాలు (గుడారాలు), విద్యుత్ అలంకరణ పనులను పరిశీలించారు . ఫ్యూచర్ సిటీకి మణిహారంగా నిలవనున్న గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతం చేసేలా అన్ని శాఖల మధ్య సమన్వయం, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని కె ఎల్ ఆర్ , సూచించారు. వచ్చే అతిథుల హెలిప్యాడ్లు, వాష్ రూమ్స్, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు. 330 ఫీట్ల రోడ్డు సహా మెట్రో, అమరావతి, బెంగళూరు, ఓడరేవు, హైస్పీడ్ రైళ్లు, విమానాల కెనెక్టివిటీని ఫ్యూచర్ సిటీకి అనుసంధానం చేస్తే. గొప్ప మహానగరంగా మహేశ్వరం అభివృద్ధి చెందుతుందని లక్ష్మారెడ్డి, ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అన్నిరంగాల్లో ఉన్న గొప్ప వ్యక్తులు, ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానిస్తున్నారని. అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సదస్సు జరిగేటప్పుడు ఫ్యూచర్ సిటీకి రావొద్దని మరోసారి స్పష్టం చేశారు,

# కాంగ్రెస్ లో చేరిన టిఆర్ఎస్ కార్యకర్తలు







మహేశ్వరం బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు

కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

కిచ్చెన్న ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ లో చేరికలు

త్వరలో హస్తం గూటికి బీజేపీ నేతలు,నాయకులు

**అక్షర విజేత మహేశ్వరం :** వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మెహబత్ నగర్, సిరిగిరిపురం గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా కాంగ్రెస్ లో చేరారు. తుక్కుగూడ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ. కొత్తగా వచ్చిన ఇతర పార్టీల నాయకులకు సముచిత స్థానం ఇస్తామన్నారు. కొత్త- పాత నాయకులు కలిసి కట్టుగా పని చేసి సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు ఖాయమని కె ఎల్ ఆర్ , ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ కి సరైన నాయకత్వం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో జనాకర్షక పథకాలు పేదలకు అమలు అవుతున్నాయని... తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమానికి పల్లె ప్రజలు అండగా నిలవాలని కిచ్చెన్న,కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులు సహా అన్ని విభాగాల నాయకులు, నాయకురాళ్లు, గ్రామకమిటీలు పాల్గొన్నాయి.

# వైన్ షాప్ ఏర్పాటు పై గలమెట్టిన మహిళలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** వైన్ షాప్ ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని చిన్న కామేళా వాసులు హెచ్చరించారు. కంటోన్మెంట్ నియోజక వర్గం 7వ వార్డు చిన్న కామేళా వద్ద వైన్ షాప్ ఏర్పాటు ను వ్యతిరేకించిన స్థానికులు ఉదయం నుంచే ఆందోళన చేపట్టి అడ్డుకున్నారు. దీనితో ఉద్రిక్త వాతవరనం నెలకొన్నది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎటువంటి అవంచనీయ సంగతులు చోటు లేకుండా చర్యలు చేపట్టారు. పేదల బతుకుల్లో మట్టి కొట్టవద్దని స్థానిక మహిళలు తెలిపారు. ఇప్పటికే కళ్ళు కాంపౌండ్ ఏర్పాటు చేయగా పలువురు ఆ కళ్ళు తాగి ప్రాణాలు కోల్పోవడంతో పాటు రోడ్డుపై సమస్యలు తప్పడం లేదన్నారు. వైన్ షాప్ ఏర్పాటుతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు ఆరోపించారు. చిన్న కామేళా వాసుల రాకపోకలకు ఇదే ప్రధాన దారి అని తెలిపారు. వైన్ షాప్ ఏర్పాటు చేస్తే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఇక తాగుడుకు బానిసైతే స్థానిక కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకుంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు చేపట్టిన ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ వార్డు మహిళా అధ్యక్షురాలు సరిత, మురళి మద్దతు తెలిపారు. వైన్ షాపు తొలగించే వరకు స్థానికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఎయిర్ లైన్స్ కాలనీలో ఏర్పాటు చేయవలసిన వైన్ షాపును దళితుల బస్తీకి దగ్గరలో ఎందుకు ఏర్పాటు చేస్తున్నారు అని సరిత నిలదీశారు. మరోవైపు వైన్ షాప్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో నాలా ఉందని, ఆనాలను కబ్జా చేసి వైన్ షాప్ ఏవిధంగా నడిపిస్తారో సమాధానం చెప్పాలన్నారు. వైన్ షాప్ తొలగించే వరకు తమ పోరాటం ఆగదని స్థానిక మహిళలు గల మెత్తారు. ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోగా...తమ కుటుంబా లు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని బోరున విలపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మలు









**అక్షర విజేత ఖమ్మం:-** నలబై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇతర పార్టీల్లో ఉన్నపుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మంచి సంబంధాలు.పార్టీని నమ్ముకుని కష్టపడే వారికే కాంగ్రెస్ పార్టీలో పదవులు.కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయం డిప్యూటీ సీఎం భట్టి సూచనలతో నిర్మాణం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పని చేయాలి.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ఉత్సవాలు.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ పేరుతో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలి అందరికీ సంక్షేమం అందరికీ అబివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన లక్ష్యం.

# కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ పార్టీలకు వారి షాక్







అందెల శ్రీరాములు సమక్షంలో భాజాపా లో చేరిన కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ నాయకులు

మహేశ్వరం మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటాం

అందెల శ్రీరాముల యాదవ్

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మొహబత్ నగర్ గ్రామంలోని కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు మండల బిజెపి అధ్యక్షులు యదీష్, ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, సమన్వయంతో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, సమక్షంలో కేతావత్ రవి నాయక్, వారి సహచరులతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం శ్రీరాములు, మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, గ్రామీణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తుమ్మటి కృష్ణ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొర చక్రు, కొర బాబుల నాయక్, లాలూ నాయక్, ఆంజనేయులు, దేవేందర్ శేఖర్, శ్రీకాంత్, శ్రీనాథ్, అనిల్, ప్రవీణ్, నరేందర్, కుమార్, శివ, బన్నీ, విజయ్, శ్రీధర్, భాస్కర్, చిన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

మంగళవారం-02-డిసెంబర్- 2025

# పొనుగోడు గ్రామంలో ఎన్నికల నియమావళిపై అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖ మరియు జిల్లా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ఎన్నికల నియమావళి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో అమలులో ఉండాల్సిన నిబంధనలు, ప్రజలు పాటించాల్సిన బాధ్యతలపై పోలీసు కళాబృందం ఆటపాటల ద్వారా ప్రజలకు చక్కగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోదాడ డి.ఎస్ పి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకోవడం వలన భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. గ్రామాలు మంచి ఎన్నికల చరిత్రను కొనసాగించాలని సూచించారు. అదే విధంగా, ప్రలోభాలకు లోనవ్వకూడదని, సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు లేదా పోస్టులు పెట్టొద్దని ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిఐ చరమంద రాజు, ఎస్సై చలికంటి నరేష్, పోలీస్ సిబ్బంది, గ్రామ పోలీస్, పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి నాగార్జున, కృష్ణ, గురులింగం,నిర్వహించారు సత్యం తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు

# ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మీడియా సమావేశం

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం %-% తెలంగాణ భవన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేశారు.





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లాకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నాడో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి.బీసీలకు న్యాయం చేసినట్లు గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ గతంలోని బిఆర్ఎస్ పార్టీ కన్నా ఖమ్మం జిల్లాలో బీసీలకు రిజర్వేషన్ పేరుతో మేలు చేసినట్లు నిరూపిస్తే.. రాజీనామా సిద్ధం.ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం.ముఖ్యమంత్రి పర్యటన ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. 6 జిల్లాల్లో పర్యటన పేరుతో ముఖ్యమంత్రి ప్రజలపై ప్రభావం చూపడానికి ప్రయత్నిస్తున్నారని, ఇది ఎన్నికల నిబంధనలకు స్పష్టమైన విరుద్ధమని తెలిపారు. ముఖ్యంగా జోగులాంబ గద్వాల, భద్రాద్రి, ఖమ్మం జిల్లాల స్థానిక సంస్థల ఓటర్లను ప్రభావితం చేసేందుకు ఈ పర్యటన జరుగుతోందని అన్నారు. ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకోవాలి. ముఖ్యమంత్రి పర్యటనను వెంటనే నిలిపివేయాలని, రాష్ట్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ఎన్నికల సంఘం తక్షణ చర్యలు తీసుకోవాలని ఏ మ్మెల్సీ తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. మహిళల ఓటును ప్రభావితం చేసే ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదు.. ఇందిరమ్మ చీరలు ఇచ్చామంటూ మహిళలు చీరలు కట్టుకొని కాంగ్రెస్‌కు ఓటేయాలని ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. "ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎన్నికల విలువలను దిగజార్చడమే" అని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది. రెండు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో తెల్పుతూ "శ్వేతపత్రం విడుదల చేయాలని" ఆయన డిమాండ్ చేశారు. రహదారులు, గ్రామీణ ప్రగతి, పట్టణ ప్రగతి, చెత్త సేకరణ, పల్లె ప్రక్రియ%శ్రీ% పూర్తిగా కుంగిపోయాయని చెప్పారు. రైతుల దుస్థితి భరించలేనిది మద్దతు ధర పేరుతో రైతులకు దగా ఖమ్మం మార్కెట్‌లో దళారుల దంద వరద సాయంలో భారీ నిర్లక్ష్యం పీఏసిఎస్ వద్ద యూరియా కోసం రైతులు రాత్రంతా కాచిన ఘటన "ఈ ప్రభుత్వం రైతులకు శత్రువులా వ్యవహరిస్తోంది" అని అన్నారు. సత్యాన్వేషణ లేకుండా బీసీ రిజర్వేషన్లపై మోసం రాష్ట్రం ప్రకటించిన 42% రిజర్వేషన్ అసలు అమలుకాని నంబర్ గేమ్ మాత్రమేనని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో మొత్తం గ్రామ పంచాయతీలు: 571, 22.2% ప్రకారం రావలసిన బీసీ సర్పంచ్ స్థానాలు: 127 కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినవి: 54 మాత్రమే "ఇదే బీసీలతో చేసిన పెద్ద ద్రోహం" అని వారు వ్యాఖ్యానించారు. ప్రతి వర్గాన్ని మోసం చేసిన ప్రభుత్వం రైతులు, పేద మహిళలు, నిరుద్యోగులు, యువత ప్రతి వర్గం విశ్వాసం కోల్పోయేలా ఈ ప్రభుత్వం పాలన సాగిందని అన్నారు. "రాష్ట్రంలోని అన్ని వర్గాలు మోసపోయినట్లు గ్రహిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం వచ్చింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం ఈ దుర్మార్గ పాలనకు ముగింపు తప్పదని" అంటూ మీడియా మిత్రులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిచ్చల తిరుమలరావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, గుండ్లపల్లి శేషు, పగడాల నరేందర్, కార్పొరేటర్ మబ్బుల్ , మాటేటి నాగేశ్వరరావు, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, లింగన్న బోయిన సతీష్, చీకటి రాంబాబు, నెమలికొండ వంశీ, షారుక్ అర్ఫత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగాఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



ముఖ్యఅతిథిగా హాజరైన తోటకూర వజ్రేష్ యాదవ్,ముప్పు శ్రీనివాసరెడ్డి ..





**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ 5వ వార్డ్ శ్రీనివాస్ నగర్ కాలనీలో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమం నేడు విజయవంతంగానిర్వహించబడింది.ముఖ్య అతిథిగా మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేసి, లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించారు.లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పేద కుటుంబాలకు మరిన్ని ఇండ్లు అందేలా కృషి చేస్తామని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తహసిల్దార్ నీ వినతి పత్రమును సమర్పించిన ఏ ఐ టి యు సీ నాయకులు

ఇందిరమ్మ పేరుతో భారీగా ఇసుక రవాణాలు.

బజార్ హత్నూర్ మండలంలో రెట్టింపు స్థాయిలో విక్రయాలు.

స్థానిక అధికారుల అనుమతి లేకుండా భారీగా రవాణా.

చోటా మోటా లీడర్లు ఇసుక మాఫియా వాళ్లకు అండదండలతో.

పేపర్ లోడ్ కాకుండా బాడీ లెవెల్ మాత్రమే నింపుతున్న వైనం.



**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలో ఏ ఐ టి యు సీ నాయకులు స్తానిక తహసిల్దార్ నీ వినతి పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఇసుక తవ్వకం,రవాణా పూర్తిగా నియంత్రణ లేకుండా సాగుతుండడం తో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార అనుమతులు లేకుండా భారీగా జరుగుతున్న, ఈ రవాణా ఇంద్రమ్మ పేరుతో నడుస్తోందని తెలిపారు. దీంతో అక్రమ ఇసుక మాఫియాల కు పూర్తిస్థాయి అవకాశాలు లభించాయి. ప్రాంతంలో రాత్రి వేళల్లోనే కాకుండా పగలు కూడా అడ్డదిడ్డంగా ట్రాక్టర్లు, ట్రాలీలు నడుస్తూ చెరువులు, వాగులు, వంకలు, నదీతీరాల ను దాదాపు ధ్వంసం చేస్తున్నాయి. అతి లోతుగా తవ్వడం వలన నీటి ప్రవాహ మార్గాలు మారిపోతున్నాయి. పంటలకు నీటి లభ్యత తగ్గిపోగా, పర్యావరణానికి కూడా ముప్పు పెరుగుతోందని తీవ్రంగా ఆరోపించారు. అధికారుల అనుమతులు లేకపోవడం వల్ల ఇసుక ధరలు కూడా భారీగా పెరిగాయి. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లను పక్కనపెట్టి, ఇసుక వ్యాపారులు తమ సొంత రేట్లు చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలు మండిపడుతున్నారు. ఇంటి నిర్మాణం కోసం ఒక లారీ ఇసుక కొనాలంటే రెట్టింపు, ధర అడుగుతున్నారు. ఇక గ్రామాల్లో రహదారుల పరిస్థితి దారుణంగా మారింది. అధిక బరువుతో నడుస్తున్న ట్రాక్టర్ల వల్ల రోడ్లు పాడైపోయి ప్రయాణికులకు ప్రమాదాలు పెరిగాయి. చిన్నారులు, మహిళలు, వృద్ధులు రాకపోకలు సాగించడం కూడా కష్టమైపోయింది.ఇసుక తవ్వకంపై ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు పెట్టినా ఇక్కడ మాత్రం ఎవరి మాట కూడా పనిచేయడం లేదు. రెవెన్యూ, పోలీస్ శాఖలు వెంటనే జోక్యం చేసి, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకొని,స్తానిక అధికారులు చుట్టు,పక్కల ఉన్న చెరువులలో ఇసుక తవ్వకాలకు అనుమతులివ్వాలని, గ్రామస్తులు, రైతులు, స్థానిక సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సీ కీర్తి రమణ మండల కార్యదర్శి,పవార్ రఘునాథ్ మండల అధ్యక్షుడు,పవార్ గంగా రామ్. సభ్యుడు, నారాయణ్, జనార్దన్,సురేష్, సుధామ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించిన షాబాద్ స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్

క్లస్టర్లలో పటిష్ట చర్యలకు ఆదేశం

అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**అక్షర విజేత షాబాద్ :** షాబాద్: సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 ప్రక్రియలో భాగంగా, సోమవారం షాబాద్ మండలంలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను షాబాద్ మండల ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన షాబాద్ మండలంలోని బోడంపహాడ్ మరియు బద్దిపడగ క్లస్టర్లలో రెండో విడత నామినేషన్ స్వీకరణను పర్యవేక్షించారు. పాలమాకుల క్లస్టర్ పరిధిలో షాబాద్, బోడంపహాడ్ గ్రామాల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మధుసూదన్ ఆదేశాలు, వివరాలు మధుసూదన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల వివరాలు, అధికారులకు ఇచ్చిన ఆదేశాలను వివరించారు నామినేషన్ వివరాలు షాబాద్ మండలాల్లో మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు 58 క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

**హెల్ప్ డెస్క్:** స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, నామిని అభ్యర్థులకు సహాయార్థం ప్రతి క్లస్టర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**అధికారులకు ఆదేశాలు:**

స్టేజ్ 1, స్టేజ్ 2 ఆర్.ఓ.లు నామిని అభ్యర్థుల అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే స్లిప్ అందజేయాలి. ప్రతి రోజు నామినేషన్ పత్రాలను టీ-పోల్ యాప్ లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలి. భద్రతా చర్యలు: క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని, నామిని అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గట్టి బందోబస్తు నిర్వహించాలని సూచించారు.



# ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు 'ఎలక్షన్ నియమావళి 'పాటించాలి ఐ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ (ఐ.పి.ఎస్)





**అక్షరవిజేత,రాయికల్:** ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ (ఐ.పీ.ఎస్) అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో రెండవ విడత గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి, నామినేషన్ల ప్రక్రియ, నామినేషన్లనుఅక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకొని ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీస్ సిబ్బంది ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధన నియమావళిని అమలు చేయాలని, నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని, పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను (అభ్యర్థుల ప్రవర్తన ను జారీ చేసిన మార్గదర్శకాలు) కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని జిల్లా ఎ.స్పీ. అశోక్ కుమార్ ఐ.పీ.ఎస్. అన్నారు. ఎస్పీ పర్యటనలో ఆయన వెంట డీ.ఎస్పీ. రఘుచందర్, రూరల్ సీ.ఐ. సుధాకర్, రాయికల్ఎస్సై సి.హెచ్.సుధీర్ రావు, మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం..

అభివృద్ధిని విస్మరిస్తున్న కాంగ్రెస్ సర్కార్..

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా..

రాయపర్తి గ్రామంలో బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



**అక్షర విజేత:** హన్మకొండ/పరకాల హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలో మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజలు నేడు మంచి రోజులు చూశారని, ఇలాంటి పాలన మరల రావాలంటే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ అకినపెల్లి లింగయ్య,నాయకులు కోడెపాక బాబులు, చెన్న గణేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అయన మాట్లాడుతూ... అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరిస్తోందని, దోపిడీ స్కాంలకే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యత నిస్తున్నదని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీచేస్తున్న అభ్యర్థులందరిని భారీ మెజారిటీలతో గెలిపించి కేసీఆర్‌కు, అలాగే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ మాయ మాటలకు మరోసారి మోసపోవద్దని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎదులాపురం మున్సిపాలిటీ కార్యాలయ పనులను పరిశీలించిన భూక్యా సురేష్ నాయక్







**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:** ఎదులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ 30 వ వార్డ్ లో గల పాత తరుణి హాట్ నందు నూతన ఎదులాపురం మున్సిపాలిటీ కార్యాలయ పనులను పరిశీలించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా పరిశీలించిన వారిలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, కేసిరెడ్డి. సురేష్ రెడ్డి, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులనే గెలిపించండి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి




**అక్షరవిజేత,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:-** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపరచిన అభ్యర్థులనే గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. సోమవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం పానుగుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఆయన పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో ఓట్లను డబ్బులతో కొనుగోలు చెయ్యాలని వ్యాపారులు , రియలేస్టేట్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు రాత్రికి రాత్రే తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలలో చేరి ప్రజలను డబ్బులతో మభ్యపెట్టి, మద్యానికి లోబర్చుకొని ప్రయోజనం పొందాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యపై పోరాడే నాయకులనే గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, సీనియర్ నాయకులు పైళ్ల యాదరెడ్డి, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, పానుగుల రమేష్, పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దళారులను నమ్మి మోసపోకండి

వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు





**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప) :** సోమవారం రోజున వెంకటాపూర్ మండలంలోని బూరుగుపేట గ్రామపంచాయతీ పరిధిలోగల ఎన్నికల నామినేషన్ నిమిత్తం తిమ్మాపూర్ వెళ్తున్న క్రమంలో పత్తి దళారులు కనబడడంతో అక్కడ ఆగి రైతులతో మాట్లాడారు. పత్తి దళారులను నమ్మి పత్తి వేయద్దు అని సూచనలు చేశారు. సి సి ఐ ములుగు జిల్లాలో ఉంది అని రైతులకు తెలిపారు. వెంటనే వారి కాంటను తనిఖీ చేసి ఇంకోసారి ఈ మండలంలో రైతులను మోసం చేయొద్దని దళారులకు సూచించారు వారి వెంట పోలీస్ సిబ్బంది రైతులు ఉన్నారు.

# ఈగ సాయికిరణ్ రెడ్డి నామినేషన్ అంతరంలో మొదలైన సందడి

ఊరేగింపుతో కార్యాలయం కిక్కిరిసింది

ప్రజాస్థాయి భారీ మద్దతు

యువత-మహిళల నుంచి అపార స్పందన

నాయకుల సమక్షంలో నామినేషన్

అంతారం రాజకీయాల్లో కొత్త ఊపు

షాబాద్ మండలం బోడంపహాడ్‌లో ఈగ సాయికిరణ్ రెడ్డి సర్పంచ్ నామినేషన్ శక్తివంతంగా దాఖలైంది. భారీ ప్రజా మద్దతుతో గ్రామంలో ఎన్నికల వేడి మరింతగా పెరిగింది.







**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలోని బోడంపహాడ్ గ్రామంలో గ్రామ్ పంచయత్ కరియాలయంలో అంతారం గ్రామ సర్పంచ్ పదవికి ఈగ సాయికిరణ్ రెడ్డి శక్తివంతంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా గ్రామంలో పండుగలాంటి వాతావరణం నెలకొని, పెద్దఎత్తున గ్రామ ప్రజలు, యువత, మహిళలు పాల్గొనడంతో కార్యక్రమం నిజమైన శక్తి ప్రదర్శనగా మారింది. డప్పులు, మేళాలు, నినాదాలతో భారీ ఊరేగింపు మధ్య గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్న సాయికిరణ్ రెడ్డికి ప్రజల మద్దతు స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో ఈగ మనోహర్ రెడ్డి, ఈగ వెంకట్ రెడ్డి, ఈగ మురళి రెడ్డి మాజీ సర్పంచ్ దర్శనాలు బుచ్చయ్య, మాజీ సర్పంచ్ కావాలి రాజు, కావాలి శేఖర్, ముజాహిద్, నర్సింలు, కుమార్, కిష్టయ్య, కళ్యాణ్, శ్రీకాంత్ తదితర నేతలు పాల్గొని అభ్యర్థికి బలపాటు ఇచ్చారు. గ్రామ పెద్దలు సాయికిరణ్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తూ, గ్రామ అభివృద్ధికి ఆయన నాయకత్వం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. నామినేషన్ అనంతరం సాయికిరణ్ రెడ్డి మాట్లాడుతూఅంతారం గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రహదారుల మెరుగుదల, కాలువల శుభ్రత, విద్యుత్ సమస్యలు, గ్రామ స్వచ్ఛత, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు శక్తివంతమైన వేదికలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని స్పష్టం చేశారు. "ప్రజలు నాపై ఉంచిన నమ్మకం నాకు ప్రేరణ. అవినీతి రహిత, పారదర్శక పరిపాలనతో అంతారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు పనిచేస్తాను" అని ??ఢ సంకల్పం వ్యక్తం చేశారు. సాయికిరణ్ రెడ్డి నామినేషన్‌తో షాబాద్ మండలంలోనే కాక అంతారం గ్రామంలో ఎన్నికల వేడి మరింతగా పెరిగింది అని స్థానికులు చెబుతున్నారు.

# ప్రాణాల మీదకు తెచ్చిన పతంగి



**అక్షర విజేత గాజువాక/ విశాఖపట్నం:** పాత గాజువాకలో ఓ బాలుడు విద్యుత్ షాకు గురై తీవ్రంగా గాయపడ్డాడు. ఆకాష్( 9) ఆదివారం సాయంత్రం డ్రైవర్స్ కాలనీలోని ఇంటి మేడమీద గాలిపటం ఎగరవేశాడు. హై టెన్షన్ను వైర్ల మధ్య గాలిపటం చిక్కుకోవడంతో దానిని లాగే ప్రయత్నం చేసి కరెంట్ షాక్ కు గురైయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆకాష్ ను తల్లిదండ్రులు కేజీహెచ్ కి తరలించారు. ఈ ఘటనపై గాజువాక పోలీసులు కేసు నమోదు చేశారు.

# కుర్వగూడ ఎన్నికల్లో వనిత, బెగరి నర్సమ్మ నామినేషన్లు "ప్రజల నమ్మకమే నా బలం"

సర్పంచ్ అభ్యర్థి వనిత వెంకటేష్: అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా ఎ వార్డ్ మెంబర్ అభ్యర్థి బెగరి నర్సమ్మ

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం





**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలోని కుర్వగూడ గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా, సోమవారం సర్పంచ్ అభ్యర్థిగా బంగరం పల్లి వనిత వెంకటేష్ మరియు 4 వార్డ్ సభ్యురాలుగా బెగరి నర్సమ్మ అధికారికంగా నామినేషన్లు దాఖలు చేశారు. వీరిద్దరూ ప్రజాసేవ, అభివృద్ధి లక్ష్యాలతో ఎన్నికల బరిలోకి దిగారు. సర్పంచ్ అభ్యర్థి బంగరం పల్లి వనిత వెంకటేష్ మాట్లాడుతూ. మార్పు తీసుకురాగల విజన్ ఉన్న మహిళా శక్తిగా వనిత వెంకటేష్ తన నిస్వార్థ అజెండాను ప్రకటించారు. ప్రజల నమ్మకమే నా బలం. ప్రజా సేవే నా ఎజెండా అని స్పష్టం చేస్తూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న ధృఢ నిశ్చయంతో ప్రజా బాట పట్టారు.ఆస్తులు సంపాదించుకోవడానికి కాదు, ప్రజలకు సేవ చేయాలనే నిస్వార్థ ఎజెండాతో బరిలోకి వచ్చాను. ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా అని హామీ ఇచ్చారు. పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళల సాధికారత, యువత శ్రేయస్సు వంటి అంశాలను తొలి ప్రాధాన్యంగా తీసుకుంటానని ప్రకటించారు. మహిళా నాయకత్వంలో గ్రామం ఎలా ఎదగగలదో నిరూపించడమే లక్ష్యమని తెలిపారు. 4 వార్డ్ మెంబర్ అభ్యర్థి బెగరి నర్సమ్మ గ్రామంలోని 4 వార్డ్ సభ్యునిగా నామినేషన్ దాఖలు చేసిన తనను ఆశీర్వదించమని గ్రామస్తులను కోరారు.ప్రజాసేవ లక్ష్యంగా ఎన్నికల రంగంలోకి అడుగుపెట్టానని, గ్రామాభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని, సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు.గ్రామంలో పుట్టి పెరిగిన తాను, పేద ప్రజల సమస్యలు, రైతుల కష్టాలు, యువత నిరాశ వంటి అన్నింటినీ దగ్గరుండి చూసిన అనుభవం తనకు ఉందని తెలిపారు.ఏకపక్ష ధోరణి ప్రదర్శించకుండా ప్రజల సూచనలతో, అందరి నిర్ణయాలతో ముందుకు సాగుతానని బెగరి నర్సమ్మ హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థి వనితను మరియు వార్డు సభ్యులు భారీ మెజారిటీతో గెలిపించి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. వనిత వెంకటేష్,బెగరి నర్సమ్మ నామినేషన్ల సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలియజేశారు.

# ఎన్నికల నియమావళి పై అవగాహన కార్యక్రమం ..







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సర్పంచ్ సంభందించి ఎన్నికల నియమాలు అమలులో భాగంగా గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో పోలీసు, జిల్లా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నికల నియమావళి ఎన్నికల ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అర్థమయ్యేలా పోలీసు కళాబృందం కళాకారులు ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలతో చైతన్యపరిచారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ డి.ఎస్.పి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని వారికి వివరించారు. గ్రామాలు ఎన్నికల విషయంలో మంచి చరిత్రను కలిగి ఉండాలని సూచించారు. ప్రలోభాలకు గురి కావొద్దు అన్నారు. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు గానీ అనుచిత పోస్టులు గాని చేయవద్దని కోరారు. ఎన్నికల సమయంలో గ్రామంలో శాంతిభద్రతులకు విగాథం కలిగించకుండా ఎన్నికల నియమావళికి లోబడి ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం కలిగి ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ చరమంద రాజు ఎస్సై చలికంటి నరేష్ పోలీస్ సిబ్బంది, గ్రామ పోలీస్ పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి నాగార్జున, కృష్ణ, గురులింగం సత్యం గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# యువత స్వయంకృషితో ఎదగాలి







వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి

తెలంగాణ కట్స్ మాంసాహార దుకాణం ప్రారంభం

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట: యువత స్వయంకృషితో ఎదగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పివిఎస్ఆర్ సెంటర్ సమీపంలో నిర్వాకులు ఆల్దాస్ నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన తెలంగాణ కట్స్ మటన్, చికెన్ మాంసాహార దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన మటన్, స్నేహ వారి చికెన్ ను వినియోగదారులకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, పోల గాని బాలు గౌడ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, సంజయ్, సోహెల్, మాద నవీన్, రమేష్, రామకృష్ణ, బంటు, అఖిల్, పవన్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య







**యాదాద్రి అక్షర విజేత :** తెలంగాణ పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం మరియు అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈగిరిప్రదక్షిణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం వారు ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అయ్యప్ప స్వాములచే గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది అయ్యప్ప స్వామి మాలదరన భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు ఉదయం ఐదు గంటలకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అయిలయ్య అయ్యప్ప స్వాముల గిరిప్రదక్షిణాన్ని ప్రారంభించారు. వేలాదిమంది అయ్యప్ప స్వామి భక్తులు లక్ష్మీనరసింహస్వామి గోవిందా స్వామియే శరణమయ్యప్ప అంటూ మహా గిరిప్రదక్షిణంలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణంలో పాల్గొన్న భక్తులకు నేరుగా గర్భాలయా దర్శనాన్ని కల్పించారు ఆలయ అధికారులు. వచ్చే స్వాములకు కూడా స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తున్నారు.. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాట్లాడుతూ..రాష్ట్ర నలుమూలల నుండి అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు వేలాది సంఖ్యలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఇదేవిధంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు..



# సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న హిజ్రాల బెగ్గింగ్ మాఫియా

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా హిజ్రాల భిక్షాటన సమస్య మరింత తీవ్రమవుతోంది. పల్లె%-%పట్నం అనే తేడా లేకుండా ప్రతి శుభకార్యానికి హిజ్రాల గుంపులు వెళ్లి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బారసాల, పుట్టినరోజులు, నామకరణాలు, గృహప్రవేశాలు వంటి కార్యక్రమాలకు ముగ్గురు-నలుగురు హిజ్రాలు అకస్మాత్తుగా చేరి, ఉన్న స్థితిగతుల్ని పట్టించుకోకుండా అధిక మొత్తంలో డబ్బులు అడుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. డబ్బులు ఇవ్వలేమని చెప్పినప్పుడు బతిమాలిన కూడా తీవ్రంగా గొడవపడి, భయపెట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఇటీవల రైల్వే స్టేషన్లలో, రైళ్లలో మాత్రమే కనిపించిన ఈ భిక్షాటన లేటెస్ట్ గా ప్రముఖ టెంపుల్ వెళ్లే దారిలో వాహనాలను ఆపి ప్రతి టూవీలర్ వెహికల్స్ కి పది రూపాయలు నుండి 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇప్పుడు బస్టాండ్లలో, బస్సుల్లో కూడా విస్తరించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారులి. దీనిని "హిజ్రాల బెగ్గింగ్ మాఫియా" అంటూ ప్రజలు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితిని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందని ప్రజలు అనుకుంటున్నారు..

# 2వ తేదీన జన్మించిన వారి జీవితం ఎలా ఉంటుందో తెలుసావారి క్యారెక్టర్ ఇదేనంట!







న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం.

1 / 5

సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు. సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు.

2 / 5

అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు. అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు.

3 / 5

అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట. అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట.

4 / 5

రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట. రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట.

# గృహ ప్రవేశం రోజు అస్సలే ఈ తప్పులు చేయకూడదంట చేస్తే అంతే ఇక







వ్యక్తులపై, కుటుంబంపై వాస్తు అనేది చాలా ఎఫెక్ట్ చూపిస్తుంటుంది. అందుకే వాస్తు బాగుండేలా చూసుకోవాలని చెబుతుంటారు. లేకపోతే చాలా కష్టాలు నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తు శాస్త్ర నియమాలు సరిగ్గా పాటిస్తే మంచి ఫలితాలు పొందడమే కాకుండా, చాలా శుభప్రదంగా కూడా ఉంటుంది. కాబట్టి పండితులు తప్పకుండా వాస్తు నియమాలు పాటించాలని చెబుతుంటారు. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

1 / 5

గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు. గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు.

2 / 5

అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట. అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట.

3 / 5

అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట. అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట.

4 / 5

అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు. అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు.

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా



వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# కోడిగంటి కృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న



**అక్షర విజేత గోపాల్పేట్ రేవల్లిలీ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని సోమవారం శ్రీ"శే"కోడిగంటి కృష్ణారెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న నివాళులు అర్పించడం జరిగింది. దీంతో ఆయన మాట్లాడుతూ నాతోటి కళాకారుడు నా మధ్యన లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, కాల కుర్మయ్య, కాలా విష్ణు, ఎద్దుల కుర్మయ్య, పొట్టల సాయి, రమేష్, నారం రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగారం లో సిద్ధివినాయక వైన్స్ ప్రారంభం

హాజరైనా తోటకూర అజయ్ యాదవ్ ,ముప్పు శ్రీనివాసరెడ్డి..






**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలో సత్యనారాయణ కాలనీ అనుకోని నాగారం రాంపల్లి మెయిన్ రోడ్డు లో సిద్ధివినాయక వైన్స్ ను కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ తాజా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్స్ , సీనియర్ నాయకులు, నాగారం బిఆర్ఎస్ పార్టీ,బీజేపీపార్టీ మరియు తదితర పార్టీ నాయకులు స్నేహ పూర్వకంగా హాజరయ్యారు. అలాగే సత్యనారాయణ కాలనీ వాసులు కూడా హరయ్యారు.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్ నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

**చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది**

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

**శక్తి స్థిరంగా ఉంటుంది**

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

**చర్మ సమస్యలు తగ్గుతాయి**

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

**మానసిక ఒత్తిడి తగ్గుతుంది**

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

**రక్తపోటు నియంత్రణలో ఉంటుంది**

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది**

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# బంగారం బాటలో వెండి..
# రికార్డు స్థాయిలోధరల పెరుగుదల




భారతదేశంలో బంగారానికి ఎంత ప్రాముఖ్యం ఉంటుందో? వెండికి కూడా అంతే ప్రాముఖ్యం ఉంటుంది. ముఖ్యంగా పూజాసామగ్రికి చాలా మంది వెండిని కొనుగోలు చేస్తూ ఉంటారు. అయితే వెండి కూడా పెట్టుబడి కింద చూడాలని నిపుణులు ఎప్పటి నుంచో చెబుతున్నారు. గత కొద్ది రోజులుగా వెండి ధర కూడా బంగారం మాదిరి కొత్త రికార్డులను సృష్టిస్తుంది. ఇటీవల ఎంసీఎక్స్‌లో వెండి ధరలు రికార్డు గరిష్టాన్ని తాకాయి. దాదాపు 3.5 శాతం పెరిగి కిలోకు రూ. 1,05,000 కు చేరుకున్నాయి, అయితే ప్రపంచ ధరలు 12 సంవత్సరాల గరిష్ట స్థాయి అయిన ఔన్సుకు 34.90 డాలర్లకు చేరుకున్నాయి. బలమైన పెట్టుబడిదారుల డిమాండ్, బలహీనపడుతున్న డాలర్, పెరిగిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఈవీ, సౌర రంగాల నుంచి పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ ఈ స్థాయి పెరుగుదలకు కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. జూన్ ప్రారంభంలో బంగారంతో పాటు వెండి కూడా ప్రధాన సాంకేతిక నిరోధక స్థాయిలను అధిగమించడంతో మార్కెట్ సెంటిమెంట్‌లో మార్పు కనిపించిందని వివరిస్తున్నారు. రెండు సంవత్సరాల తర్వాత యూఎస్ డాలర్ కనిష్ట స్థాయికి చేరుకోవడంతో పాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పునరుద్ధరించిన వాణిజ్య యుద్ధ ఆందోళనలు కూడా విలువైన లోహాల ర్యాలీకి ఆజ్యం పోస్తున్నాయని నిపుణులు వివరిస్తున్నారు. బంగారం-వెండి నిష్పత్తి 107 నుంచి 95కి బాగా పడిపోయిందని బలమైన వృద్ధి సామర్థ్యంతో సాపేక్షంగా తక్కువ విలువ కలిగిన ఆస్తిగా బంగారం కంటే వెండికి పెట్టుబడిదారులు ప్రాధాన్యత పెరుగుతున్నట్లు సూచిస్తుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా వెండి ధరలు దీపావళి నాటికి రూ.1,20,000 చేరుకోవచ్చుని వివరిస్తున్నారు. ఆర్థిక అనిశ్చితి పెరగడం, సేవల రంగంలో సంకోచం, మార్చి 2023 తర్వాత అత్యంత నెమ్మదిగా ప్రైవేట్ ఉద్యోగాల వృద్ధి వంటి కారణాలు నేపథ్యంలో గురువారం బంగారం ధరలు కూడా పెరిగాయి. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.91,300 మరియు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.99,600 వద్ద ఉంది. మూడు శాతం జీఎస్టీతో బంగారం ధరలు ముంబైలో 10 గ్రాములకు రూ.1 లక్షను తిరిగి చేరుకుని రూ.1,02,588 వద్ద ఉన్నాయి. గత కొన్ని నెలల్లో అద్భుతమైన పురోగతి తర్వాత బంగారం ధరలు రాబోయే రెండు నెలల్లో 12-15% తగ్గవచ్చని వివరించడం గమనార్హం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారం, వెండి పెట్టుబడుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఐపీఓల బాట పడుతున్న కంపెనీలు..
# నిధుల సమీకరణే ప్రధాన లక్ష్యం




ఇటీవల కాలంలో చాలా భారత కంపెనీలు తమ వ్యాపార విస్తరణ చేపట్టాలని కోరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో నిధుల సమీకరణకు ఐపీఓ (ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్) మాత్రమే మంచి నిర్ణయమని భావిస్తున్నారు. ఐపీఓ ద్వారా నిధుల సమీకరణకు సెబీ (ఎస్ఈబీఐ)కు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఓ బాట పట్టే కంపెనీల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇటీవల ఐపీఓలకు వెళ్లే కంపెనీల సంఖ్య కొద్దిగా మందగించింది. ఈ నేపథ్యంలో ఆరు సంస్థలు రూ. 20,000 కోట్ల వరకు సమీకరించడానికి అనుమతించిన తర్వాత ఐపీఓ మార్కెట్‌కు మార్కెట్ నియంత్రణ సంస్థ నుంచి బూస్టర్ డోస్ లభించింది. ఇందులో హెచ్‌డీబీ ఫైనాన్షియల్ (రూ. 12,500 కోట్లు), డోర్ఫ్ కేటల్ కెమ్స్ (రూ. 5,000 కోట్లు), విక్రమ్ సోలార్ (రూ. 1,500 కోట్లు)తో పాటు మరో మూడు కంపెనీలు ఉన్నాయి. ఈ అనుమతులతో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నుంచి అనుమతి పొందిన 72 కంపెనీల ఐపీఓల నిధుల సమీకరణ రూ. 1.4 లక్షల కోట్లకు చేరుకుందని ఇటీవల వెల్లడైన డేటా ప్రకారం తెలుస్తోంది. అలాగే మరో 68 కంపెనీలు రూ. 95,000 కోట్ల వరకు సేకరించడానికి సెబీ ఆమోదం కోసం వేచి ఉన్నాయి. మొత్తం మీద 140 సంస్థలు రూ. 2.35 లక్షల కోట్ల వరకు సేకరించవచ్చు. మార్చి, ఏప్రిల్ నెలల్లో కొంత ప్రశాంతత కనిపించిన తర్వాత మే నెలలో %ఖూూ% కార్యకలాపాలు కొంత ఊపందుకున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. దీనివల్ల కంపెనీలు మరిన్ని ఇష్యూలతో ముందుకు రావడానికి విశ్వాసం కలిగిందని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల జాబితాలో కొన్ని ప్రముఖ కంపెనీలు ఉండడం విశేషం. ఏథర్ ఎనర్జీ, ఏజిస్ వోపాక్ టెర్మినల్స్, స్కాన్ బెంగళూరు, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు ఇష్యూ సైజులను 15-30 శాతం తగ్గించుకున్నాయి. అయితే ఆయా కంపెనీ లిస్టింగ్ లాభాలు కూడా అద్భుతంగా లేవు. ఉదాహరణకు ఏథర్ ఎనర్జీ లిస్టింగ్‌లో 2.18 శాతం ఎక్కువగా లిస్టింగ్ చేయగా, ఏజిస్ వోపాక్, స్కాన్ బెంగళూరు రెండూ 6 శాతం తగ్గింపుతో లిస్టింగ్ చేశాయి. స్కోడా ట్యూబ్స్ ఫ్లాట్‌గా లిస్టింగ్ చేసింది. అలాగే వీటి పనితీరు 2025 ఆర్థిక సంవత్సరంలో లో కనిపించిన 30 శాతం బేసి లిస్టింగ్ లాభాలకు చాలా దూరంగా ఉంది. మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు దేశీయ, విదేశీ పెట్టుబడిదారుల నుంచి వచ్చే పెట్టుబడులను గ్రహించడంలో ఐపీఓ సరఫరా ముఖ్యమైన పాత్ర పోషించిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో పేలవమైన పనితీరును దృష్టిలో ఉంచుకుని మార్కెట్‌కు ఏదో ఒక రకమైన ఉత్ప్రేరకం అవసరమని వివరిస్తున్నారు. ముఖ్యంగా పెట్టుబడిదారులలో పెట్టుబడులపై ఉత్సాహం కొరవడిందని, చాలా ఐపీఓల్లో పెట్టుబడి కూడా లివరేజ్ ద్వారా జరుగుతుంది కాబట్టి ఖర్చు ప్రయోజనం పెట్టుబడిదారుడిలోనే ఉండాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు

# బక్రీద్ రోజు బ్యాంకులకు సెలవు ఉంటుందా




బక్రీద్ సందర్భంగా బ్యాంకులు మూసి ఉన్నప్పటికీ ఇతర ఆన్‌లైన్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. వీటికి ఎటువంటి ఆటంకం ఉండదు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ మాధ్యమాలు అందుబాటులో ఉంటాయి. కానీ, చెక్ క్లియరెన్స్, నగదు విత్‌డ్రావల్.. ఈద్ అల్-అధా లేదా ఈద్ ఉల్-జుహా లేదా బక్రీద్ అని కూడా పిలుస్తారు. ఇది ఇస్లాం రెండవ పవిత్ర పండుగ. జూన్ 7, శు క్రవారం భారతదేశంలో దీనిని జరుపుకునే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఈ బక్రీద్ పండగ ఖచ్చితమైన తేదీ నెలవంక దర్శనంపై ఆధారపడి ఉంటుంది. ఈ రోజున పండుగను పురస్కరించుకుని చాలా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు మూసి ఉంటాయి. ఈ అయితే బక్రీద్ సందర్భంగా ఆర్బీఐ బ్యాంకులకు సెలవు ప్రకటించింది. అలాగే 8వ తేదీన ఆదివారం అవుతుంది. సాధారణంగా ఈ రోజు బ్యాంకులకు సెలవు. బక్రీద్ సందర్భంగా తిరువనంతపురం, కొచ్చిలోని బ్యాంకులు శుక్రవారం, జూన్ 6, 2025న మూసి ఉంటాయి. జూన్ 7, 2025 శనివారం నాడు అహ్మదాబాద్, గ్యాంగ్‌టాక్, ఇటానగర్, కొచ్చి, తిరువనంతపురం మినహా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. ముఖ్యంగా జూన్ 7, 2025 నెలలో మొదటి శనివారం, కాబట్టి అహ్మదాబాద్, గ్యాంగ్‌టక్, ఇటానగర్, కొచ్చి, తిరువనంతపురంలోని బ్యాంకులు తెరిచి ఉంటాయి.

**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

మీకు తెలుసా..? రైలు బోగీలపై ఉండే ఈ నంబర్ల అర్థం ఏంటి?
మాటల యుద్ధం.. ట్రంప్‌పై మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు
బంగారు రుణాలపై ఆర్బీఐ కొత్త రూల్.. కేంద్రం జోక్యంతో బిగ్ రిలీఫ్
మహిళలకు దిమ్మదిరిగే షాక్.. మళ్లీ లక్ష రూపాయలకు చేరుకున్న బంగారం

బక్రీద్ సందర్భంగా బ్యాంకులు మూసి ఉన్నప్పటికీ ఇతర ఆన్‌లైన్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. వీటికి ఎటువంటి ఆటంకం ఉండదు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ మాధ్యమాలు అందుబాటులో ఉంటాయి. కానీ, చెక్ క్లియరెన్స్, నగదు విత్‌డ్రావల్/డిపాజిట్ వంటి సేవలు అందుబాటులో ఉండవు. ఆ రోజు అవసరమైన లావాదేవీలను ముందుగానే పూర్తి చేయడం ఉత్తమం.

## ఆ జీఎస్టీ శ్లాబ్ విషయంలో కేంద్రం
# కీలక నిర్ణయం ఆ వస్తువల ధరల తగ్గింపు

మార్కెటింగ్ రంగంలోని వారికి జీఎస్టీ అంటే పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. ముఖ్యంగా వివిధ రకాల పన్నులన్నింటినీ ఒకే రకమైన పన్ను విధానంలోకి తీసుకొచ్చి వేసే పన్నును జీఎస్టీ అంటారు. దేశంలో విక్రయించే వివిధ వస్తువుల వివిధ శాతాలతో జీఎస్టీ విధిస్తారు. అయితే 12 శాతం శ్లాబ్ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జీఎస్టీలో 12 శాతం పన్ను స్లాబ్‌ను తొలగించే ప్రణాళికను జీఎస్టీ కౌన్సిల్ త్వరలో పరిశీలించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ శ్లాబ్ నాలుగు నుంచి మూడుకు తగ్గించవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు జూన్-చివరిలో లేదా జూలైలో కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో 12 శాతం శ్లాబ్ గురించి జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన రాష్ట్ర ఆర్థిక మంత్రులతో కూడిన కౌన్సిల్ ఆదాయ తటస్థతను కొనసాగిస్తూ 12 శాతం స్లాబ్‌ను తొలగించడం ద్వారా రేట్లను తగ్గించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జీఎస్టీ విధానంలో ప్రధానంగా నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి, 5%, 12%, 18%, 28%. అయితే దీంతో పాటు ఆభరణాలపై కూడా 3 శాతం ఉంది. చాలా మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, నిపుణులు, జీఓఎం ప్రతినిధులు 12 శాతం %+ూ% స్లాబ్‌ను తొలగించే ప్రణాళికను సమర్థించారు. ఈ శ్లాబ్ కిందకు వచ్చే వస్తువులను 5 శాతం లేదా 18 శాతానికికి మార్చవచ్చని నివేదికల్లో స్పష్టం అవుతుంది. ముఖ్యంగా రోజువారీగా ఉపయోగించే సామూహిక వినియోగ వస్తువులను 5 శాతం పన్ను స్లాబ్‌కి మార్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.




**జూన్ 30 వరకే అవకాశం.. ఈ పని చేయకుంటే రేషన్ కార్డు రద్దు!**

భారతదేశంలో డ్రైవింగ్ లైసెన్స్ ఎలా పొందాలి? అర్హతలు, నిబంధనలు ఏంటి

రూ.1,244 కోట్ల కుంభ కోణం.. తన్మయ్ శర్మ అరెస్ట్.. ఇంతకీ ఇతనెవరు?

బక్రీద్ రోజు బ్యాంకులకు సెలవు ఉంటుందా..?

ఈ సేవలపై పన్ను తగ్గింపు

ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాలు అంటే వెన్న, నెయ్యి, జున్ను, పండ్ల రసాలు, జామ్‌లు, జెల్లీలు, నమ్కీన్లు (భుజియాతో సహా) వంటి వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది.

**డ్రై ఫ్రూట్స్ అంటే బాదం, ఖర్జూరం, ఇతర డ్రై ఫ్రూట్స్ ధరలు తగ్గే అవకాశం**

పండ్ల రసం ఆధారిత పానీయాలు, ప్యాక్ చేసిన కొబ్బరి నీళ్లు.

గొడుగులు, నిర్దిష్ట గృహోపకరణాలు, చెరకు లేదా కలపతో చేసిన ఫర్నిచర్.

జనపనార లేదా పత్తితో చేసిన పెన్సిళ్లు, క్రేయాన్లు, హ్యాండ్‌బ్యాగులు, షాపింగ్ బ్యాగులు.

రూ.1000 కంటే తక్కువ ధరతో ఉండే పాదరక్షల ధరలు

డయాగ్నస్టిక్ కిట్లు

నిర్మాణ సామగ్రి అంటే పాలరాయి, గ్రానైట్ బ్లాక్స్‌లు

వీటి ధరలు పెరిగే అవకాశం

రూ.7500 వరకు ఉండే హోటల్ వసతి ధరలపై 18 శాతం శ్లాబ్ విధింపు

ఎకనామిక్ తరగతుల్లో విమానాల టిక్కెట్ల ధరలు

కొన్ని నిర్దిష్ట నిర్మాణ పనులు.

కొన్ని రకాల మల్టీమోడల్ రవాణా సేవలు.

కొన్ని రకాల వృత్తిపరమైన, సాంకేతిక, వ్యాపార సేవలు

# క్రెడిట్‌కార్డు హోల్డర్స్‌కు ఆ రెండు
# బ్యాంకుల షాక్ కీలక నియమాల మార్పు




బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ నేపథ్యంలో లావాదేవీల విషయంలో కీలక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వివిధ కార్డుల ద్వారా చేసే లావాదేవీల సంఖ్య పెరిగింది. ఉద్యోగస్తుల ఎక్కువగా క్రెడిట్ కార్డులను వాడడం పరిపాటిగా ఉంది. అయితే ఇటీవల ఓ రెండు బ్యాంకులు క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు షాక్ ఇచ్చాయి. వచ్చే నెల నుంచి కీల నియమాలు మారతాయని ప్రకటించాయి. భారతదేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకులుగా ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు తమ క్రెడిట్ కార్డు వినియోగదారులకు కీలక విషయాలను తెలిపాయి. ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డ్ కలిగి ఉంటే జూలై 1, 2025 నుంచి నియమాలు మారతాయని వివరించాయి. ఆయా మార్పుల గురించి మరిన్ని వివరాలను చూద్దాం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆన్‌లైన్ గేమింగ్, వాలెట్ లోడ్‌లు, బీమా లావాదేవీలపై రివార్డ్ పాయింట్లకు సంబంధించిన ఛార్జీలను సవరిస్తోంది. ఈ అప్‌డేట్స్ మీరు మీ క్రెడిట్ కార్డ్‌ను ఉపయోగించే విధానాన్ని ప్రభావితం చేయవచ్చు. మీరు ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై నెలకు రూ.10,000 కంటే ఎక్కువ ఖర్చు చేస్తే ఆ మొత్తంపై 1 శాతం రుసుము వసూలు చేస్తారు. అయితే మీరు ఎంత ఖర్చు చేసినా ఈ రుసుము నెలకు రూ.4,999కి పరిమితం చేశారు. అలాగే క్రెడిట్ కార్డును వినియోగించి థర్డ్-పార్టీ వాలెట్‌కి (పేటీఎం, మొబిక్విక్, ఫ్రీచార్జ్, లేదా ఓలా మనీ వంటివి) ఒక నెలలో రూ. 10,000 కంటే ఎక్కువ యాడ్ చేస్తే ఆ మొత్తం లావాదేవీ మొత్తానికి 1 శాతం రుసుము కూడా వసూలు చేస్తారు. మీ యుటిలిటీ బిల్లు చెల్లింపులు నెలకు రూ. 50,000 దాటితే మొత్తం ఖర్చుపై 1 శాతం ఛార్జ్ చేస్తాయి. అయితే బీమా చెల్లింపులు ఎటువంటి అదనపు రుసుమును వసూలు చేయవు. అలాగే అద్దె చెల్లింపులపై 1 శాతం రుసుము మునుపటిలాగే కొనసాగుతుంది. రూ. 15,000 కంటే ఎక్కువ ఇంధన ఖర్చులకు, 1 శాతం రుసుము వర్తిస్తుంది, కానీ గరిష్ట రుసుము రూ. 4,999కి పరిమితం చేస్తారు. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనలు ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవా ఛార్జీలు, వినియోగ నిబంధనలను కూడా నవీకరించింది. నగదు డిపాజిట్లు, చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టులు, పే ఆర్డర్ లావాదేవీల కోసం కస్టమర్లు ఇప్పుడు డిపాజిట్ చేసిన ప్రతి రూ.1,000కి రూ.2 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. కనీస ఛార్జీ రూ.50, గరిష్టంగా రూ.15,000 ఉంటుంది. గతంలో రూ.10,000 వరకు డిపాజిట్‌లకు రూ.50, పెద్ద మొత్తాలకు రూ.1,000కి రూ.5 చొప్పున వసూలు చేసేవారు. ఏటీఎం ఛార్జీలు కూడా పెరిగాయి. ఇతర బ్యాంకుల ఏటీఎంలలో మూడు ఉచిత లావాదేవీల తర్వాత ఐసీఐసీ ఆర్థిక లావాదేవీలకు రూ.23 మరియు ఆర్థికేతర లావాదేవీలకు రూ.8.50 వసూలు చేస్తుంది. అప్‌డేటెడ్ విధానం ప్రకారం గత త్రైమాసికంలో కనీసం రూ. 75,000 ఖర్చు చేసిన ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్ హోల్డర్లు మాత్రమే తదుపరి మూడు నెలల పాటు ఉచిత దేశీయ విమానాశ్రయ లాంజ్ యాక్సెస్‌కు అర్హత ఉంటుంది.

## ఐఫోన్ లవర్స్‌కి అదిరిపోయే న్యూస్ మార్కెట్‌లోకి
# ఆపిల్ 17 సిరీస్ వస్తున్నాయ్! ధరెంతో తెలుసా



ఆపిల్ ఐఫోన్.. కొందరికి ఇదో డ్రీమ్ ఫోన్.. అధునాతన సాంకేతికత, భద్రత, ఫ్యాషన్ కి నిదర్శనమైన లగ్జరీ ఫోన్ ఆపిల్ 16 సిరీస్ తో మార్కెట్ లో ఇప్పటి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు ఆపిల్ నాలుగు కొత్త మోడల్స్ తో ఐఫోన్ 17 సిరీస్ ఫోన్లు మార్కెట్‌లోకి విడుదల చేయబోతుంది. ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్ మోడళ్లను సెప్టెంబర్ 2025లో లాంచ్ చేయనుంది. ఈ సిరీస్ భారతదేశంలో ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తోంది.. ఆపిల్ సాంప్రదాయం ప్రకారం.. ఐఫోన్ 17 సిరీస్ సెప్టెంబర్ 11 నుంచి 13 మధ్య విడుదల కానుందని లీక్స్ సూచిస్తున్నాయి. ప్రీ-ఆర్డర్లు లాంచ్ తర్వాత వెంటనే ప్రారంభమవుతాయి. అంటే సెప్టెంబర్ చివరి నాటికి ఈ ఫోన్లు మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి. అందిన సమాచారం ప్రకారం ఐఫోన్ 17 ధర భారత్‌లో సుమారు రూ.89,990 నుంచి ప్రారంభం కానుంది. ఐఫోన్ 17 ఎయిర్ ధర రూ.90,000 నుంచి రూ.1,19,999 వరకు ఉండవచ్చు. ఐఫోన్ 17 ప్రో ధర రూ.1,29,999, ఐఫోన్ 17 ప్రో మాక్స్ ధర రూ.1,44,900 నుంచి రూ.1,69,990 వరకు ఉండవచ్చని అంచనా. ఈ ధరలు డిజైన్ అప్‌గ్రేడ్‌లు ఇంపోర్ట్ టాక్స్‌ల కారణంగా కొంత ఎక్కువగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ 17 మరియు ఐఫోన్ 17 ఎయిర్ మోడళ్లలో ఆపిల్ కొత్త %ూా%19 చిప్‌సెట్ ఉపయోగించబడుతుందని, అయితే ఐఫోన్ 17 ప్రో మరియు ప్రో మాక్స్ మోడళ్లలో మరింత శక్తివంతమైన %ూా%19 ప్రో చిప్‌సెట్ ఉంటుందని ఊహాగానాలు ఉన్నాయి. ఈ చిప్‌సెట్‌లు 3%ఆర్కిటెక్చర్‌పై ఆధారపడి ఉంటాయి. ఇది అద్భుతమైన పనితీరు మరియు బ్యాటరీ సామర్థ్యాన్ని అందిస్తుంది. ప్రో మోడళ్లలో 12%, స్టాండర్డ్ మోడళ్లలో 8% ఉండవచ్చని సమాచారం. డిస్‌ప్లేలో ఈ సారి అన్ని ఐఫోన్ 17 మోడళ్లు 120% ప్రోమోషన్ డిస్‌ప్లేలతో వస్తాయని లీక్స్ సూచిస్తున్నాయి, ఇది గతంలో కేవలం ప్రో మోడళ్లకు మాత్రమే పరిమితమైంది. ఐఫోన్ 17 ఒక 6.3-ఇంచ్ సూపర్ రెటీనా డిస్‌ప్లేను, ఐఫోన్ 17 ఎయిర్ 6.6-ఇంచ్ డిస్‌ప్లేను, ఐఫోన్ 17 ప్రో మాక్స్ 6.9-ఇంచ్ డిస్‌ప్లేను కలిగి ఉండవచ్చు. ఐఫోన్ 17 ఎయిర్ 5.5%ఎఎ% మందంతో అత్యంత సన్నని ఐఫోన్‌గా నిలవనుంది. అలాగే టెక్నాలజీతో ఆల్వేస్-ఆన్ డిస్‌ప్లే ఫీచర్ కూడా అందుబాటులో ఉంటుందని అంచనా. కెమెరా ఫీచర్లు ఐఫోన్ 17 సిరీస్‌లో కెమెరా అప్‌గ్రేడ్‌లు ఆకర్షణీయంగా ఉండనున్నాయి. అన్ని మోడళ్లలో 24%పీు% ఫ్రంట్ కెమెరా, 48% రియర్ కెమెరా సెటప్ ఉండవచ్చు. ప్రో మోడళ్లలో 48% టెలిఫోటో లెన్స్ హైబ్రిడ్ రియర్ ప్యానెల్ డిజైన్ ఉంటాయని ఊహాగానాలు ఉన్నాయి. అదనంగా, ఆపిల్ యొక్క కొత్త 5% మోడెమ్ , వై-ఫై 7 సపోర్ట్‌తో కనెక్టివిటీ మెరుగవుతుంది. ఐఫోన్ 17 సిరీస్ ఆపిల్ అభిమానులకు కొత్త డిజైన్, అధునాతన టెక్నాలజీ అద్భుతమైన పనితీరును అందించనుందని సమాచారం..ఆపిల్ అధికారిక ప్రకటనతో రానున్న రోజుల్లో ఆపిల్ 17 సిరీస్ గురించి మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# జీవితపు ఎడారిలో..



తోబుట్టువులు, అన్నదమ్ముల జీవితాలలో వెలుగులు నింపడం కోసం ఎడారి ప్రవాసానికి వచ్చే అనేక మంది చివరకు కుటుంబ జీవితాలకు... తోబుట్టువులు, అన్నదమ్ముల జీవితాలలో వెలుగులు నింపడం కోసం ఎడారి ప్రవాసానికి వచ్చే అనేక మంది చివరకు కుటుంబ జీవితాలకు, ఆప్యాయతలకు దూరమవుతున్నారు. ఈ కారణంగా మానసిక ఒత్తిళ్ళకు గురవుతూ అనారోగ్యం పాలవుతున్న ప్రవాసులు ఎందరో ఉన్నారు. అహర్నిశలు కష్టపడి పైసకు పైసా జతచేసి కుటుంబాలకు పంపితే కష్టం తెలియని కుటుంబాలు డబ్బుతో మాత్రమే తమకు పని అని, మనిషితో కాదన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి. యవ్వనంలోకి అడుగుపెట్టిన తొలినాళ్ళలోనే ఎడారులకు చేరుకుని అరబ్బుల పెత్తనంపై పోరాడి గెలిచినప్పటికీ ఇంట్లో అన్నదమ్ములతో ఓడిపోయి చివరకు రిక్తహస్తాలతో, నిరాశా నిస్పృహలతో కొట్టామిట్టాడుతున్నారు. అనారోగ్యంతో మరణించిన తండ్రి, అడుగడుగున ఉన్న అప్పులు, పట్టించుకోని బంధువులు. అరకొరగా కూలీ చేసి సంపాదించే అన్నకు తోడుగా కుటుంబానికి చేయూతనిచ్చేందుకు వచ్చిన నెల్లూరు జిల్లా యువకుడు ఒకరు తన ఆప్తుల కోసం సర్వం త్యాగం చేశాడు. యజమాని కాఠిన్యాన్ని భరిస్తూ ఆకలితో గడిపాడు. అలా ఎంతో కష్టపడి సంపాదించిందంతా ఆ యువకుడు అన్నకు పంపగా, అతడు తన పిల్లల పెళ్ళిళ్లు చేశాడు, చదువులు చెప్పించాడు. తమ్ముడు పంపిన డబ్బుతో తన పేర ఆస్తులను కొను గోలు చేసిన ఆ అన్న ఇప్పుడు మొత్తం తనదేనంటున్నాడు. అన్యాయం జరిగితే న్యాయస్థానానికి వెళ్ళి కేసు వేసుకోమంటున్నాడు. ఏళ్లకు ఏళ్ళు కష్టపడి, స్వదేశానికి తిరిగి వెళ్ళిన తమ్ముడు తనకు జరిగిన మోసం గురించి బంధుమిత్రులతో చెప్పి బోరుమన్నాడు. చేసేది లేక పాత మిత్రుల సహాయంతో వీసా పొంది మళ్ళీ గల్ఫ్‌కు తిరిగి వచ్చాడు కానీ అనారోగ్యం వల్ల సక్రమంగా ఉద్యోగం చేయలేకపోతు న్నాడు. అలాగని ఆర్థిక కారణాలతో స్వదేశానికి వెళ్ళడానికీ వెనుకంజ వేస్తున్నాడు, షుగర్ వ్యాధితో కళ్ళు సరిగ్గా కనిపించకపోయినా తన పిల్లల కోసం ఏడ్చుకొంటూ పని చేస్తు న్నాడు, ఇక్కడి నుంచి అతడు పంపే డబ్బు కొరకు భార్య, పిల్లలు ప్రతి నెలా ఆతృతగా ఎదురు చూస్తుంటారు. మెదక్ జిల్లాకు చెందిన మరో యువకుడికి ఏడుగురు తమ్ముళ్ళు, చెల్లెళ్ళు. టైలరింగ్ పని చేసే తండ్రి అనారోగ్యంతో మంచం పాలవగా అప్పులు పెనుభారంగా మారాయి. కుటుంబం గడిచీ గడవక నెట్టుకొచ్చేది. దానికి తోడు పెళ్ళికి ఎదుగుతున్న చెల్లెళ్లు, తమ్ముళ్ళ చదువు ఎలాగా అనుకుంటూ అందరికంటే పెద్దవాడయిన అన్న డిగ్రీ చదువును వదిలిపెట్టి అప్పులు చేసి ఎడారి విమానమెక్కాడు. చెల్లెళ్ల వివాహాలను ఘనంగా జరిపించాడు. సంపాదించిన ప్రతి నయా పైసా ఇంటికి పంపించాడు. లక్షలలో సంపాదించినా కనీసం బ్యాంకు ఖాతా కూడ తెరుచుకోలేదు. అన్న గల్ఫ్‌కు వెళ్ళేవరకు అన్నం కోసం తిప్పలు పడ్డ ఆ కుటుంబం గతాన్ని మరిచిపోయింది. కాపురానికి వచ్చిన భార్య భర్త కష్టార్జితం రాళ్ళపాలవుతోందని గ్రహించే సరికి కుటుంబ కలహాలు పెరిగాయి. సంపాదించిన ఆస్తులను తమ్ముళ్ళు, బావలు గుంజుకున్నారు. జీవితంలో ఎక్కువకాలం విదేశాలలో గడపడంతో తోబుట్టులను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యాడు. ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా కనీసం ఇంట్లోకి అతడి పిల్లలను కూడ రానివ్వలేదు. ఎవరి కోసం తాను రేయింబవళ్ళు కష్టపడ్డాడో వాళ్లే పరాయివారు కావడాన్ని తట్టుకోలేకపోయాడు. పని చేసేందుకు ఓపిక లేకపోయినా తన పిల్లల కోసం కష్టపడ్డాడు. చివరకు అతడు ప్రవాసంలోనే అనారోగ్యంతో కన్నుమూయగా స్వదేశంలో అతడి పిల్లలు, భార్య అతికష్టంగా బతుకీడుస్తున్నారు. భార్య పగటిపూట ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా, రాత్రి పూట ఇంట్లో బట్టలు కుడుతుండగా ఆమె భర్త సంపాదనతో ఎదిగిన వారందరు హాయిగా ఉన్నారు. ఈ రకంగా కుటుంబ బాధ్యతలతో చిన్న వయస్సులో ఎడారులకు వచ్చి చివరకు తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకున్న తెలుగు ప్రవాసులు అసంఖ్యాకంగా ఉన్నారు. వారి మనోవేదన అర్థం చేసుకోగల వారెవ్వరు?

# బంగ్లాదేశ్ జాతిపితగా ముజిబుర్ పేరు తొలగింపు



బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ జాతిపితగా బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ పేరును తొలగించింది. ఈ మేరకు ఆ దేశ లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ సంబంధాల మంత్రిత్వ శాఖ మంగళవారం రాత్రి ఆర్డినెన్స్ జారీచేసింది. స్వాతంత్ర్య సమరయోధుడు.. పదానికి కొత్త నిర్వచనం ఇస్తూ, ఓ చట్టాన్ని యూనస్ ప్రభుత్వం సవరించిందని, జాతిపిత అన్న బిరుదును షేక్ ముజిబుర్ రెహమాన్‌కు తొలగించినట్టు 'ఢాకా ట్రిబ్యూన్' వార్తా కథనం పేర్కొన్నది. మాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్ల నుంచి తొలగించిన కొద్ది రోజుల్లోనే యూనస్ ప్రభుత్వం ఈ చర్యను చేపట్టింది. 'బంగ్లాదేశ్ విముక్తి యుద్ధానికి యూనస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం తీసుకొచ్చింది. బంగబంధు స్వాతంత్ర్య పిలుపు మేరకు యుద్ధం జరిగిందని, బంగ్లాదేశ్ విమోచనం పొందిందని ఇంతకుముందున్న చట్టం పేర్కొన్నది' అని అంటూ 'ద డెయిలీ స్టార్' న్యూస్ పేపర్ పేర్కొన్నది.

# రాజస్థాన్‌లో నకిలీ ఎరువుల రాకెట్





నకిలీ ఎరువులు, నాణ్యత లేని విత్తనాలను తయారు చేస్తున్న 30 పరిశ్రమలపై రాజస్థాన్ ప్రభుత్వం దాడులు చేసింది. జైపూర్, కిషన్‌గఢ్, శ్రీ గంగా నగర్ తదితర పారిశ్రామిక ప్రాంతాల్లో ఇటీవల ఈ సోదాలు కొనసాగాయి. పాలరాయి వ్యర్థాలు, రాతి తునకలు(స్టోన్ డస్ట్), రంగులను వాడి తయారు చేసిన నకిలీ ఎరువులను మార్కెట్లోని కొన్ని రకాల బ్రాండ్ల పేరుతో అమ్ముతున్నట్టు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. ఇఫ్కో లేబుల్ కలిగిన ఈ నకిలీ ఎరువులను నిత్యం రెండు లక్షలకు పైగా సంచుల చొప్పున రాజస్థాన్‌తో పాటు హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లోని వేలాది మంది రైతులకు విక్రయిస్తున్నట్టు తేలింది. ఈ నకిలీ ఎరువుల దందాకు కొందరు పర్యవేక్షక అధికారులు సహకరించారని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ నకిలీ ఎరువుల అమ్మకాలు యథేచ్ఛగా సాగాయని దర్యాప్తు అధికారులు తెలిపారు.

# వ్యవస్థీకృతమైన పోలీసు హింస







దేశంలో జైళ్లు 5.70 లక్షలమంది ఖైదీలతో నిండిపోయాయి. గత దశాబ్దంలో ఖైదీల సంఖ్య 50శాతం కంటే పెరిగిపోగా, అనేక రాష్ట్రాల్లో ఉండాల్సిన దాని కంటే 200 శాతం ఎక్కువగా ఖైదీలు జైళ్లలో... 'దేశంలో జైళ్లు 5.70 లక్షలమంది ఖైదీలతో నిండిపోయాయి. గత దశాబ్దంలో ఖైదీల సంఖ్య 50శాతం కంటే పెరిగిపోగా, అనేక రాష్ట్రాల్లో ఉండాల్సిన దాని కంటే 200 శాతం ఎక్కువగా ఖైదీలు జైళ్లలో మగ్గిపోతున్నారు. నిద్రపోయేందుకు సరైన స్థలం కూడా దాదాపు 31శాతం ఖైదీలకు లభించడం లేదు. మొత్తంగా 20శాతానికి పైగా ఖైదీలు మూడేళ్లకు పైగా విచారణ లేకుండా మగ్గిపోతున్నారు. జైళ్లలో 30శాతం పైగా సిబ్బంది పోస్టులు ఖాళీలు ఉన్నాయి.' మంగళవారంనాడు ఢిల్లీలో విడుదలైన 'ఇండియా జస్టిస్' రిపోర్ట్ సారాంశమిది. మాజీ న్యాయమూర్తులు, న్యాయనిపుణులు, పలు పౌర సంస్థలు కలిసి రూపొందించిన నివేదిక ఇది. దేశంలో నేర న్యాయవ్యవస్థ తీరుతెన్నులను అది వెల్లడించింది. రూల్ ఆఫ్ లా అమలు చేయడంలో భారతదేశం 142 దేశాల్లో 77వ స్థానంలో ఉన్నది! నేర న్యాయవ్యవస్థను అమలు చేయడంలో 89వ స్థానంలో ఉన్నది!! భారతదేశంలో నేరాలను అదుపు చేయడంలో ఫోరెన్సిక్ సైన్స్, కృత్రిమ మేధ (ఏఐ) వంటి టెక్నాలజీలను సమర్థంగా ఉపయోగిస్తున్నామని, ప్రజలకు న్యాయాన్ని సకాలంలో సంతృప్తికరంగా అందించేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం నాడు అఖిల భారత ఫోరెన్సిక్ సైన్స్ సమ్మిట్‌లో ప్రసంగిస్తూ అన్నారు. కేంద్ర హోంమంత్రి మాటలకూ, ఆచరణలో కనిపిస్తున్న దానికీ పొంతన లేదు. తాను మాట్లాడిన ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలోనే 50శాతానికి పైగా ఖాళీలు ఉన్న విషయం ఆయనకు తెలియనిది కాదు. జైళ్లు నిండిపోకుండా ఉండాలంటే, ప్రజలకు సకాలంలో న్యాయం అందాలంటే న్యాయ వ్యవస్థ సరిగా పనిచేయాలి. కాని దేశంలో హై కోర్టులు, జిల్లా కోర్టుల్లో 5.1 కోట్ల మేరకు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సగటున మూడేళ్లకు పైగా 61 శాతం కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. 1987లో లా కమిషన్ దేశంలో ప్రతి పదిలక్షల మందికి కనీసం 50 మంది న్యాయమూర్తులు ఉండాలని తెలిపింది. కాని ఏ రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి లేదు. ప్రతి పదిలక్షల మందికీ కేవలం 15 మంది న్యాయమూర్తులే ఉన్నారు. జిల్లా కోర్టుల్లో ప్రతి జడ్జిపైనా 2200 కేసుల భారం ఉంది. ఈ పరిస్థితి మూలంగా క్రింది కోర్టుల్లో మూడేళ్లకు మించిన పెండింగ్ కేసులు 25 నుంచి 45 శాతానికి పెరిగిపోయాయి. బిహార్‌లో అయితే క్రింది కోర్టుల్లో 71 శాతం కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టుల్లో ఈ పరిస్థితి ఇంతకంటే ఘోరంగా ఉన్నది. దేశంలోని 25 హైకోర్టుల్లో అయిదేళ్లకు మించి పెండింగ్‌లో ఉన్న కేసులు 51 శాతానికి పై మాటే. సుప్రీంకోర్టులో అయితే 81వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దేశం అత్యాధునిక ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందాలంటే నేర న్యాయవ్యవస్థ, రూల్ ఆఫ్ లా సక్రమంగా ఉండడం ముఖ్యం. ఒక దేశం అభివృద్ధి చెందిందని చెప్పేందుకు కేవలం ఆర్థిక ప్రగతి మాత్రమే కొలమానం కాదు. సామాజిక శాంతి, అందరికీ సమాన న్యాయం కూడా అభివృద్ధికి కొలమానాలే. కాని ఇక్కడ ప్రజలకు సకాలంలో న్యాయం అందడం అనేది ఒక సుదూర స్వప్నంగా మిగిలిపోయింది. న్యాయం ఆలస్యం కావడం అంటే న్యాయాన్ని నిరాకరించడమే అన్నది ఒక నానుడి. కాని మన నేతలు ఎంత టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నా. కోర్టులు, పోలీసు స్టేషన్లకు వెళ్లిన వారికి మనం ఎన్ని దశాబ్దాలు వెనుకగా ఉన్నామో అర్థమవుతోంది. ప్రజలకు న్యాయం అందడమే కష్టమైనప్పుడు దళితులు, మైనారిటీలు, ఆదివాసీలు అన్న తేడా లేకుండా సమాన న్యాయం అందడానికి మనకు ఎంత కాలం పట్టాలి? దేశంలో పేరుకుపోయిన కేసులన్నీ పరిష్కారం కావాలంటే 324 సంవత్సరాలు పడుతుందని నీతీ ఆయోగ్ ఒక నివేదికలో పేర్కొంది. న్యాయవ్యవస్థలో మహిళలు, దళితులు, ఆదివాసీలు, బీసీల శాతం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. జిల్లా కోర్టుల్లో న్యాయమూర్తుల్లో కేవలం 14 శాతం మంది ఎస్సీలు కాగా హై కోర్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు చెందినవారు అయిదు శాతం మంది మాత్రమే ఉన్నారు. బీసీలు కేవలం 25.6 శాతం మంది మాత్రమే. న్యాయవ్యవస్థ వేగంగా న్యాయం అందించకపోవడానికి న్యాయమూర్తుల సంఖ్య, మౌలిక సదుపాయాలు లేకపోవడం కారణమైతే, ప్రజలు చట్టం, న్యాయం పట్ల నమ్మకం కోల్పోవడానికి పోలీసు వ్యవస్థ కూడా కారణం. భారతదేశంలో పోలీసింగ్ పరిస్థితిపై కామన్ కాజ్, లోక్‌నీతి%–%సీఎస్‌డీఎస్ వారం రోజుల క్రితం విడుదల చేసిన నివేదిక అనేక పచ్చి నిజాలను వెలికితీసింది. దేశంలోని 8వేల మంది పోలీసులను ఈ సంస్థలు ప్రశ్నించి నివేదికను రూపొందించాయి. దేశంలో నేరాలను పరిష్కరించాలంటే చట్టవ్యతిరేకంగా బలప్రయోగం చేయడమే సరైనదని పోలీసుల్లో అత్యధికులు భావిస్తున్నారని ఈ నివేదిక వెల్లడించింది. వారికి రూల్ ఆఫ్ లా అన్నా, నిబంధనలు పాటించడమన్నా లెక్కలేదని తెలిపింది. సమాచారం రాబట్టాలంటే హింస తప్పదని సగానికి పైగా పోలీసులు చెప్పారని వెల్లడించింది. వ్యవస్థ నేరస్థులను రక్షిస్తుందని ఈ నివేదిక తెలిపింది. ప్రజల్లో భయం ఉండాలంటే బలప్రయోగం తప్పదని 55 శాతం మంది పోలీసులు చెప్పారని, సీరియస్ కేసుల్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించాల్సిందేనని 30శాతం మంది సమర్థించుకున్నారని, చిన్ననేరాలకు కూడా హింసించకపోతే నిజాలు బయటకురావని 9శాతం మంది పోలీసులు చెప్పారని తెలిపింది. అరెస్టుకు నిబంధనల ప్రకారం వ్యవహరించాలంటే ప్రతిసారీ సాధ్యం కాదని 24శాతం మంది పోలీసులు అంగీకరించారని తెలిపింది. పోలీసుల ప్రతాపానికి గురైన వారిలో అత్యధికులు దళితులు, ముస్లింలు, ఆదివాసీలు, మురికివాడల్లో నివసించేవారే కావడం గమనార్హం. దీంతో చట్టాలు ఎవరికి అనుకూలంగా పనిచేస్తున్నాయో అర్థమవుతుంది. ఎలాంటి ఫోరెన్సిక్ నైపుణ్యం లేకుండానే డాక్టర్లు వైద్యపరీక్షలు చేయడం, మెజిస్ట్రేట్లు తరుచూ మౌన ప్రేక్షకులుగా ఉండిపోవడం సహజ పరిణామం. ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారమే 2011-2022ల మధ్య పోలీసు కస్టడీలో 1107 మంది మరణించారు. కాని ఒక్క పోలీసు అధికారికి కూడా శిక్షపడలేదు అసలు భారత న్యాయవ్యవస్థనే పోలీసు హింస కమ్మి వేసిందని, టెక్నాలజీ, ఏఐ గురించి ఎంత మాట్లాడుకున్నా ఒక రకంగా పోలీసు హింస అనేది దేశంలో వ్యవస్థీకృతంగా మారిందని వ్యాఖ్యానించింది. భారత రాజ్యాంగం పోలీసు కస్టడీలో హింసాకాండను పూర్తిగా నిషేధించింది. నాగరిక సమాజంలో న్యాయం. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలు ప్రధానం. హింస అనేది ఆటవిక సంస్కృతిని ప్రతిబింబించడమే కాదు, మానవ సంబంధాలను హరించివేస్తుంది. సమాజంలో అన్ని వర్గాలకు చట్టం ?సమరీతిలో వర్తించాలంటే పోలీసులు వృత్తి నైపుణ్యం, జవాబుదారీతనంతో వ్యవహరించాలి. హింసాకాండకు వ్యతిరేకంగా అనేక దేశాలు అంతర్జాతీయ ఒడంబడికలకు అనుగుణంగా చట్టాలు చేసినప్పటికీ మన దేశం మాత్రం ఈ విషయంలో పెద్ద పట్టింపు లేకుండా వ్యవహరిస్తోంది. హింస, చట్టవ్యతిరేక హత్యలకు రాజకీయ వ్యవస్థలు ప్రోద్బలం కలిగించడమే ఇందుకు కారణం. ఈ క్రమంలో మానవ హక్కుల సంఘాలు కూడా కోరలు లేని నామమాత్ర సంస్థలుగా మిగిలిపోయాయి. 1997లో డికె బసు వర్సెస్ ఆఫ్ స్టేట్ ఆఫ్ బెంగాల్ కేసులో సుప్రీంకోర్టు పోలీసు కస్టడీలో హింసాకాండ, మరణాలు పెరిగిపోతున్నాయని పేర్కొంది. పోలీసు కస్టడీలో హింసాకాండ మానవ హక్కులను పూర్తిగా హరించి వేసి మనిషి ఉనికికే ముప్పుగా మారిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎన్వీ రమణ ఒక సందర్భంలో వ్యాఖ్యానించారు. దాదాపు 19 సంవత్సరాల క్రితం సుప్రీంకోర్టు పోలీసు సంస్కరణలపై సమగ్రమైన తీర్పు నిచ్చింది. కాని ఇంతవరకూ ఈ సంస్కరణలపై ఏ ప్రభుత్వమూ దృష్టి సారించలేదు. ఈ సంస్కరణలు కావాలని సుప్రీంకోర్టులో పోరాడిన ఉత్తరప్రదేశ్ మాజీ డీజీపీ ప్రకాశ్‌సింగ్ పోలీసులు, రాజకీయ నాయకులు పరస్పరం ఆధారపడడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాఖ్యానించారు. పోలీసులు లేకుండా రాజ్యం కోరలు లేనిదవుతుందని అన్నారు. రాజకీయ నాయకులు పోలీసులు తమ అడుగులకు మడుగులొత్తాలని, తమ రాజకీయ ఎజెండా అమలు చేయాలని అనుకుంటారని, పోలీసులపై రాజకీయనేతల పెత్తనం లేకుండా కొంత స్వతంత్రత ఏర్పర్చడం అవసరమని అన్నారు. పోలీసుల శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతల నుంచి దర్యాప్తు బాధ్యతలను వేరు చేయాలని చెప్పిన సుప్రీంకోర్టు, వారు జవాబుదారీగా వ్యవహరించేందుకు అనేక ప్రతిపాదనలూ చేసింది. డీజీపీలను తాత్కాలికంగా నియమించకుండా యూపీఎస్సీ ద్వారా నియమించాలని తెలిపింది. డీజీపీలకు నిర్దిష్టంగా రెండేళ్ల కాలపరిమితిని విధించి రాజకీయ జోక్యం లేకుండా చూడాలని, బదిలీలు, పోస్టింగులు పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డుకు అప్పగించాలని, పోలీసులపై ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, కేంద్ర స్థాయిలో జాతీయ సెక్యూరిటీ కమిషన్ నియమించి నియామకాల బాధ్యతలు అప్పగించాలని తెలిపింది. ఈ సూచనలేవీ ప్రభుత్వాలు పాటించడం లేదని, అనేక రాష్ట్రాల్లో నిబంధలను ఉల్లంఘించి పోలీసులను నియమిస్తున్నారని, ఈ నియామకాల్లో తీవ్రమైన అవినీతి జరుగుతోందని ఇటీవల ప్రముఖ న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, దుష్యంత్ దవే సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. తాము మే నెలలో పోలీసు సంస్కరణలపై దృష్టి సారిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా చెప్పారు. అప్పటికి ఆయన పదవీవిరమణ చేస్తారు. ఆ తర్వాత కొత్త సీజే ఈ తీర్పులపై దృష్టిసారిస్తారో కాలగర్భంలో కలిపివేస్తారో చెప్పలేం. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో కనీసం మూడో స్థానానికి చేరాలనుకుంటున్న భారతదేశం ఆ దేశాల్లో ఉన్న ప్రమాణాలకు అనుగుణంగా న్యాయ, భద్రతా వ్యవస్థలను సంస్కరించుకోకపోతే అభివృద్ధికి అర్థం లేనట్లే.

# ప్రచ్ఛన్న హస్తం కాదు, అది ప్రజల పిడికిలి!









బంగ్లాదేశ్ ఏర్పడిన రోజులు మసకగా అయినా గుర్తున్నవారికి, ఆ దేశపు అర్ధశతాబ్ది స్వతంత్ర ప్రయాణం విచారం కలిగిస్తుంది. బ్రిటిష్ వలసపాలన నాటినుంచి బెంగాల్ మీద ప్రయోగాలు... బంగ్లాదేశ్ ఏర్పడిన రోజులు మసకగా అయినా గుర్తున్నవారికి, ఆ దేశపు అర్ధశతాబ్ది స్వతంత్ర ప్రయాణం విచారం కలిగిస్తుంది. బ్రిటిష్ వలసపాలన నాటినుంచి బెంగాల్ మీద ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. మొగ్గ తొడుగుతున్న జాతీయోద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి బెంగాల్‌ను చీల్చినప్పుడు తీవ్రంగా ప్రతిఘటించిన ప్రజలు, తరువాత దేశవిభజన సమయంలో తామే మతప్రాతిపదికగా వేరయ్యారు, నెత్తుటి వరదలుగా కలహించుకున్నారు. పాకిస్థాన్ దుష్పరిపాలన, వివక్షలతో విసిగిపోయిన తూర్పు పాకిస్థాన్ భాషా ప్రాతిపదికన తిరుగుబాటు చేసి బంగ్లాదేశ్ అయింది. దేశం ఏర్పడిన నాలుగేళ్లకే ఆయన సైన్యం చేతిలో హత్యకు గురి అయ్యారు. నాటి నుంచి సైనిక పాలనలు, హత్యలు, అడపాదడపా ఎన్నికలు, తిరిగి కూల్చివేతలతో సంక్షోభంలోనే బంగ్లాదేశ్ ప్రయాణిస్తూ వచ్చింది. వీటన్నిటి మధ్యనే అనేక తరాల ప్రజలు జీవనం సాగించారు, కొంత పురోగతి పొందారు, అప్పుడప్పుడు నిస్పృహ చెందారు, పోరాడారు, అణచివేతలు ఎదుర్కొన్నారు. తాజాగా ఇప్పుడు అక్కడ జరిగిన పరిణామంలో, మొదటిసారిగా, జనసామాన్యం తమ గొంతు బలంగా వినిపించే, తమ అభీష్టాన్ని నెరవేర్చుకునే ప్రయత్నం చేసింది. క్రూరమైన నియంతృత్వాన్ని చెలాయించి, బతుకుజీవుడా అంటూ భారత్‌కు పారిపోయిన షేక్ హసీనా, బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు, బంగబంధు ముజిబుర్ రెహమాన్ కుమార్తె కావడం విషాదం. ఈమె సమకూర్చుకున్న అప్రదిష్ట, తండ్రి స్మారకాల మీద కూడా దాడులకు కారణమయింది. పొరుగింటికి నిప్పు అంటుకున్నప్పుడు, అందులోని మనుషులకు ఏమి జరిగిందో అన్న ఆవేదనతో పాటు, అది తమ ఇంటిని కూడా కాలుస్తుందేమోనన్న భయం కూడా ఇరుగింటివారికి కలుగుతుంది. బంగ్లాదేశ్ పరిణామాల విషయంలో భారత్ కలవరానికి అర్థం ఉంది. హింసా విధ్వంసాలు ఎటు మలుపు తిరుగుతాయో, ఫలితంగా దేశంలోకి శరణార్థులు వెల్లువలా వచ్చిపడతారేమో, అన్న ఆందోళనలు కలగడంలో ఆశ్చర్యం లేదు. ఇక, దక్షిణాసియా, గ్లోబల్ రాజకీయాల నేపథ్యంలో అర్థం చేసుకోవలసిన అంశాలు మరికొన్ని ఉన్నాయి. షేక్ హసీనా భారత్‌తో స్నేహసంబంధాలలో ఉండేవారు. ఆమె చిరకాల ప్రత్యర్థి ఖలీదా జియా భారత్ వ్యతిరేక ధోరణిలో ఉండేవారు. ఈశాన్య భారతంలోని తిరుగుబాటు దారులకు ఖలీదా ఆశ్రయం ఇచ్చి ప్రోత్సహించేవారు. పాకిస్థాన్, చైనా, అమెరికాలతో స్నేహంగా ఉండేవారు. మిలిటెంట్ ఇస్లామ్ వాదం ప్రభావం బంగ్లాదేశ్ మీద కూడా పడింది. ఆ వైపు నుంచి కూడా భారతదేశానికి సమస్య ఏర్పడింది. మిలిటెంట్లను హసీనా అదుపు చేసినంతగా, ఖలీదా చేయలేదు. బలహీనంగా ఉన్న బంగ్లాదేశ్‌ను తమ అదుపులోకి తెచ్చుకోవడానికి చైనా చిరకాలంగా ప్రయత్నిస్తోంది. తానే బలహీనపడిపోయి ఉన్న పాకిస్థాన్ ఇంకా పాత పరాభవాన్ని మరచిపోలేక, సైన్యం ద్వారా, కొన్ని రాజకీయ మత సంస్థల ద్వారా తన ప్రభావాన్ని వేస్తోంది. చైనా, పాక్ ఈ విషయంలో పరస్పరం సహకరించుకుంటున్నాయని భారత్ భావిస్తోంది. సుదూరాన ఉన్న అమెరికాకు, దక్షిణాసియా ఎంతో కీలకమయిన ప్రాంతం. చైనాను అదుపు చేసే స్నేహాల కోసం, స్థావరాల కోసం వెదుకుతూ వస్తోంది. తమ సైనిక కేంద్రం పెడతామని అమెరికా అడిగిందని, అందుకు తాను అంగీకరించలేదని హసీనా ఈ మధ్య అన్నారు. చైనాను బలహీనపరచాలనే అమెరికా ప్రాజెక్టులో చేతులు కలపడానికి ఉత్సాహపడుతున్నప్పటికీ, ఉపఖండ భూభాగం మీద అమెరికాకు చోటు ఇచ్చే ప్రతిపాదనకు మాత్రం భారత్ అంగీకరించదు. మరి బంగ్లాదేశ్ విషయంలో భారత్ ఏమి కోరుకుంటోంది? అక్కడి ప్రజలకు రుచించని సాహస నిర్ణయాలేవీ తీసుకోవాలనుకోదు. హసీనాకు తాత్కాలిక ప్రాతిపదికన ఆశ్రయం ఇచ్చాము కానీ, ఆమెను ఇక్కడే కొనసాగించే ఉద్దేశం లేదని భారత విదేశాంగ మంత్రి సూచిస్తూనే ఉన్నారు. అక్కడి పరిస్థితులు చక్కబడాలని కోరుకోవడంతో పాటు, కొత్తగా ఏర్పడే తాత్కాలిక ప్రభుత్వంలో భారత వ్యతిరేక శక్తులది పైచేయి కాగూడదని ఆశిస్తోంది, బహుశా అందుకు ప్రయత్నం కూడా చేస్తూ ఉండవచ్చు. ఇక్కడ భారత వ్యతిరేక శక్తులంటే, జమాతే ఇస్లామీ, ఖలీదాజియా నాయకత్వంలోని బిఎన్‌పి, అక్కడి సైన్యంలోని చైనా, పాకిస్థాన్ అనుకూల అధికారులు! అవామీలీగ్ కార్యకర్తలుగా, నాయకులుగా ఉన్న హిందువులు రాజకీయ కారణాల వల్లే లక్ష్యంగా మారారు. హింసను విరమించుకోవాలని ఉద్యమనాయకులు, వివిధ రాజకీయనేతలు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. హసీనా వ్యతిరేక పోరాటంలో ముందుభాగాన ఉన్న విద్యార్థి నాయకులు, సైనిక పాలనకు తాము వ్యతిరేకమని, విశ్వసనీయత ఉన్న ప్రజారంగ వ్యక్తి ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరడం విశేషం. వారు కోరినట్టుగానే నోబెల్ బహుమతి గ్రహీత, సూక్ష్మపొదుపు ఉద్యమాన్ని నిర్వహించిన మహమ్మద్ యూనస్ బంగ్లా ప్రభుత్వ బాధ్యతలు చేపట్టబోతున్నారు. హసీనా ప్రభుత్వం వల్ల తీవ్రమైన వేధింపులను ఎదుర్కొన్న యూనస్ పశ్చిమదేశాలకు అనుకూలుడని చెబుతారు. భారత్‌తో సత్సంబంధాలు ఎంతటి కీలకమైనవో యూనస్‌కు తెలుసును కాబట్టి, ఆయన వైఖరి సానుకూలంగా ఉండవచ్చునని భారత్ ఆశిస్తోంది. భారత్‌తో స్నేహంగా ఉండడంతో పాటు, షేక్ హసీనా హయాం లౌకిక విధానాలతో కొనసాగింది. మత ఉద్రిక్తతలు చాలా తక్కువ. వస్త్ర పరిశ్రమకు ప్రపంచంలో మార్కెట్‌ను విస్తరింపజేసి, దేశంలో ఉపాధిని పెంచారు. దీర్ఘకాలం 'సుస్థిరత' కొనసాగింది. ఇవన్నీ నిజమే కావచ్చు. కానీ, 17 కోట్ల జనాభాలో 3 కోట్లమంది నిరుద్యోగులు. బంగ్లాదేశ్ కరెన్సీ 'టాకా' విలువ 28 శాతం తగ్గింది. మూడేళ్లలో విదేశీమారక నిల్వలు 44 శాతం తగ్గాయి. 2021లో 5.51 శాతం ఉన్న ద్రవ్యోల్బణం 2024లో 9.73 శాతానికి చేరింది. వీటన్నిటి ప్రతిఫలనాలు జనజీవనంలో వ్యక్తమయ్యాయి. ప్రజలు తమ అవసరాలను, అసమ్మతిని చెప్పుకోవడానికి ఆస్కారం లేకుండా పోయింది. ప్రతిపక్షం అణగారిపోయింది. నిర్బంధం తారస్థాయికి చేరింది. అక్రమనిర్బంధాలు, చట్టవ్యతిరేక కాల్చివేతలు ప్రపంచ ప్రఖ్యాతి పొందాయి. తమ అసహనానికి ప్రాతినిధ్యం వహించే రాజకీయ శక్తే లేకపోయిన ప్రజలు తామే వీధుల్లోకి వచ్చారు. ఇందుకు ఏ కుట్రా, ప్రచ్ఛన్నహస్తమూ అవసరం లేదు. హసీనా, బంగ్లా పాలకవర్గాలూ చేజేతులా తెచ్చుకున్న దుస్థితే ఇది. భారత ప్రతిపక్షాలు బుధవారం నాడు పార్లమెంటులో బంగ్లా పరిణామాలు ఇస్తున్న రాజకీయ సందేశాన్ని వక్కాణించాయి. భారతదేశంలోని రాజకీయార్థిక పరిస్థితులను బంగ్లా పరిణామాలతో పోల్చారు. పైపైన అంతా బాగానే కనిపిస్తున్నా, లోలోపల ముదురుతున్న సంక్షోభాన్ని గుర్తించకపోతే, భారత ప్రభుత్వానికి కూడా ముప్పు తప్పదన్నట్టు వారు హెచ్చరించారు. మరి ఎందుకు, ఘనత వహించిన ప్రసార, సమాచార సాధనాలు, బంగ్లాదేశ్‌లో జరుగుతున్నదంతా భారత్‌కు వ్యతిరేకంగానే అన్నట్టుగా, హసీనా అపరాధం ఏమీ లేనట్టుగా చిత్రిస్తున్నాయి? ఇస్లామిస్టు అరాచకశక్తుల ఇష్టారాజ్యం నడుస్తోందని, హిందువుల మీద హత్యాకాండ జరుగుతోందని ఇంటెలిజెన్స్ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ చానెళ్లు ఎందుకు ప్రసారాలు చేస్తూ భయపెడుతున్నాయో తెలియడంలేదు. యూనస్ చేతికి ప్రభుత్వం వచ్చినంత మాత్రాన, మంత్రం వేసినట్టు పరిస్థితి మారిపోదు. రేపటికి పరిస్థితులు మారి, విచ్ఛిన్న శక్తులు దేశాన్ని అతలాకుతలం చేసే హింసకు పాల్పడవచ్చు, చెప్పలేము. కానీ, ఇప్పటికి అయితే, బంగ్లాదేశ్‌లో చాలా వేగంగా పరిస్థితులు కుదురుకుంటున్నాయి. గురువారం నాడు తాత్కాలిక ప్రభుత్వం ప్రమాణం తరువాత, శాంతిభద్రతలు సాపేక్షంగా మెరుగుపడే ఒక వాతావరణం ఏర్పడుతుంది. మౌలిక జీవన పరిస్థితులు మెరుగుపడితే తప్ప, అశాంతి తగ్గదు. ఆ దిశగా ప్రయాణం మొదలయిందని ఒక సూచన వ్యక్తమైతే ప్రజలు సహనంతో ఎదురుచూస్తారు. తమ బెంగాలీ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి పాకిస్థాన్‌తో తెగదెంపులు చేసుకున్నవారు బంగ్లాదేశీయులు. వారి జాతీయ గీతం 'అమర్ సోనార్ బంగ్లా' కర్త రవీంద్రనాథ్ ఠాగోర్. హసీనాకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆందోళనకారులకు ప్రేరణ, ఉత్సాహం ఇచ్చిన పద్యం ద్విజేంద్రలాల్ రాయ్ 20వ శతాబ్ది తొలిసంవత్సరాలలో రాసిన "ధనో ధాన్యో పుష్పో భరా" అన్న బెంగాలీ గీతం. "ధనధాన్యాలతో, పుష్పాలతో నిండిన మాతృభూమీ, స్వప్నాలలో పుట్టి, స్మృతులతో నిండిన తల్లీ, నీవంటి నేల ఇంకెక్కడన్నా ఉందాబీ నా మాతృభూమీ, రాజ్యాలన్నిటికీ రాణీ".. అంటూ కీర్తించే ఈ పాటలో మాతృదేశం ఆనాటి ఉమ్మడి భారతదేశం. ఇప్పుడు బంగ్లాదేశ్‌ను ఉద్దేశించి కూడా అక్కడి పోరాటవాదులు అదే పాడుకుంటున్నారు. భాషతో, నేలతో ముడిపడిన ఆ మమకారాన్ని బంగ్లాదేశ్ కొనసాగించి తీరుతుంది!ప్రచ్ఛన్న హస్తం కాదు, అది ప్రజల పిడికిలి!

## అదంతా తప్పుడు ప్రచారం.. నెయ్యి నాణ్యత

# వివాదంపై ఫుడ్ సేఫ్టీ ట్రిబ్యునల్‌కు పతంజలి




పతంజలి తమ ఆవు నెయ్యి నాణ్యతపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. గుర్తింపు లేని ల్యాబ్‌లో పరీక్షలు జరిగాయని, గడువు ముగిసిన శాంపిల్‌పై కోర్టు ఉత్తర్వులు అన్యాయమని తెలిపింది. విలువ లోపాలు సహజమని, ఇది నాణ్యతను ప్రభావితం చేయదని స్పష్టం చేసింది. ఫుడ్ సేఫ్టీ ట్రిబ్యునల్‌లో అప్పీల్ చేయనున్నట్లు తెలిపింది. యోగా గురువు బాబా రాందేవ్ నేతృత్వంలోని పతంజలి సంస్థ తమ ఆవు నెయ్యి నాణ్యతపై ఇటీవల వచ్చిన వార్తలను ఖండించింది. అవన్నీ తప్పుడు వార్తలని తీవ్రంగా ఖండించింది. నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించడానికి కఠినమైన పరీక్షల తర్వాతే తమ ఆవు పాలు, నెయ్యిని విక్రయిస్తున్నట్లు సంస్థ స్పష్టం చేసింది.

**ఆరోపణలు వాదనలు**

పిథోరగఢ్‌లోని ఆహార భద్రతా విభాగం 2020 అక్టోబర్ 20న దాఖలు చేసిన కేసును ఉటంకిస్తూ పతంజలి తన ప్రకటనలో ప్రధానంగా మూడు అంశాలను లేవనెత్తింది:

**చీూదీూ-గుర్తింపు లేని లాబొరేటరీ**

నెయ్యిని పరీక్షించడానికి ఉపయోగించిన రిఫెరల్ లాబొరేటరీకి %చీూదీూ% (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్) గుర్తింపు లేదని పతంజలి తెలిపింది. అందువల్ల అక్కడ నిర్వహించిన టెస్ట్ చట్టబద్ధంగా ఆమోదయోగ్యం కాదని.. నాసిరకం ప్రయోగశాల తమ ఉత్తమ నాణ్యత గల ఆవు నెయ్యిని నాణ్యత లేనిదిగా ప్రకటించడం విడ్డూరంగా ఉందని మండిపడింది.

**పరీక్ష సమయంలో గడువు ముగిసిన ఉత్పత్తి**

శాంపిల్‌ను తిరిగి పరీక్షించినప్పుడు ఉత్పత్తి యొక్క గడువు అప్పటికే ముగిసిందని కంపెనీ ప్రశ్నించింది.

**విలువపై స్పష్టీకరణ**

కోర్టు ఉత్తర్వులో నెయ్యి తినడానికి హానికరం అని ఎక్కడా పేర్కొనలేదని పతంజలి స్పష్టం చేసింది. ఆర్డర్ కేవలం %=వీ% విలువ లో స్వల్ప వ్యత్యాసాన్ని మాత్రమే ప్రస్తావించిందని.. ఇది నెయ్యిలోని అస్థిర కొవ్వు ఆమ్లాల స్థాయిని సూచిస్తుందని తెలిపింది. ఇది సహజమైన ప్రక్రియ అని, మానవ శరీరంలో హిమోగ్లోబిన్‌లో స్వల్ప వ్యత్యాసాలు లాగానే ఇది నెయ్యి నాణ్యతను ప్రభావితం చేయదని వివరణ ఇచ్చింది.

**ఫుడ్ సేఫ్టీ ట్రిబ్యునల్‌లో అప్పీల్**

కంపెనీ కీలక వాదనలను పరిగణలోకి తీసుకోకుండా కోర్టు ప్రతికూల ఉత్తర్వు జారీ చేసిందని.. ఇది చట్టబద్ధంగా అన్యాయమని పతంజలి తెలిపింది. ఈ ఉత్తర్వుపై తాము ఫుడ్ సేఫ్టీ ట్రిబ్యునల్‌లో అప్పీల్ దాఖలు చేస్తున్నామని, తమ ఉత్పత్తుల నాణ్యత ఆధారంగా ట్రిబ్యునల్ తమకు అనుకూలంగా తీర్పు ఇస్తుందనే విశ్వాసం ఉందని పతంజలి ప్రకటించింది.

# మీ ఇంట్లో కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందా..? ఇలా చేస్తే సగం తగ్గుతుంది.. ఏం చేయాలంటే..?



ఇంట్లో కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని బాధపడుతున్నారా..? అజాగ్రత్తతో మీరు చేసే పనుల వల్లనే మీరు ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నారు. శ్రద్ధతో కొన్ని చిట్కాలు పాటించడం వల్ల విద్యుత్ బిల్లును మీరు సగం వరకు తగ్గించుకునే ఛాన్స్ ఉంది. ఆ ట్రిక్స్ మీరు పాటించండి. ఇంట్లో లైట్లు, ఫ్యాన్లు ఆపేయలేదని పిల్లలపై తల్లిదండ్రులు కోపానికి గురైన ఘటనలు తరచూ ఇళ్లల్లో చూస్తూ ఉంటాం. సంపాదించేవాడికే డబ్బు విలువ తెలుస్తుంది అన్నట్లు.. అవసరం లేనప్పుడు లైట్లు ఎందుకు ఆపేయలేదు.. డబ్బు సంపాదిస్తే నీకు దాని విలువ తెలుస్తుంది అంటూ తల్లిదండ్రులు పిల్లలపై గరం అవుతూ ఉంటారు. కరెంట్ ఛార్జీలు భారీగా పెరిగిన నేపథ్యంలో సామాన్యులకు అది గుదిబండగా మారింది. ఇప్పట్లో ఏసీలు, కూలర్లు, ఫ్రీజ్‌లు అందరి ఇళ్లల్లో ఉంటున్నాయి. దీంతో కరెంట్ బిల్లులతో జేబుకు చిల్లు పడటం తప్పడం లేదు. కానీ కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కరెంట్ బిల్లును తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకుందామా..

**బల్బులు వాడండి**

ఇంట్లో బల్బులను మాత్రమే వాడండి. ఎందుకంటే అవి 80 శాతం వరకు తక్కువ శక్తిని వినియోగిస్తాయి. దాని వల్ల తక్కువ విద్యుత్‌ను వాడతాయి. అంతేకాకుండా ఎక్కువకాలం కూడా పనిచేసే సామర్థ్యం అవి కలిగి ఉంటాయి. ఎల్ఈడీ బల్బులు ఖరీదైనవి అయినప్పటికీ.. వాటిని వాడితే మీకు కరెంట్ బిల్లు తగ్గుతుంది.

**స్మార్ట్ పవర్ స్ట్రిప్స్ ఉపయోగించండి**

టీవీలు, ఛార్జర్లు, మైక్రోవేవ్‌లు లాంటివి అలాగే ప్లగిన్ చేసి ఉంచినప్పుడు కూడా విద్యుత్‌ను ఉపయోగించుకుంటాయి. దీని వల్ల విద్యుత్ వృథా అవుతుంది. వాటిని వినియోగించనప్పుడు తీసివేయండి. లేకపోతే మార్కెట్లో స్మార్ట్ పవర్ స్ట్రిప్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటిని వినియోగిస్తే విద్యుత్‌ను తగ్గిస్తాయి.

**ఏసీని 24 దగ్గర సెట్ చేయండి**

ఏసీ టెంపరేచర్‌ను 24 దగ్గరే ఉంచండి. మీరు ఏసీ ఉష్ణోగ్రతను తగ్గించినప్పుడల్లా పవర్ ఎక్కువ తీసుకుంటుంది. ఒక్కో పాయింట్ తగ్గించినప్పుడల్లా 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం అనేది పెరిగే అవకాశాలున్నాయి. దీనికి బదులు మీకు ఏసీ రూమ్ మొత్తం వ్యాపించాలంటే ఏసీ పక్కన సీలింగ్ ఫ్యాన్‌ను ఉపయోగించండి. దీని వల్ల మీకు విద్యుత్ ఆదా అవుతుంది.

**5 స్టార్ రేటింగ్ పరికరాలు కొనుగోలు చేయండి**

మీరు ఫ్రీజ్, వాషింగ్ మెషీన్లు, ఏసీలు లాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కొనుగోలు చేయాలంటే వాటిపై పవర్ ఎంత వినియోగించుకుంటాయనే రేటింగ్స్ ఉంటాయి. మీరు 5 స్టార్ %దీజుజు% రేటింగ్ కలిగిన వాటిని కొనుగోలు చేయండి. వీటి ధర ఎక్కువగా ఉన్నా.. ఇవి తక్కువ విద్యుత్‌ను వినియోగిస్తాయి కాబట్టి కరెంట్ బిల్లును తగ్గిస్తాయి.

**గీజర్లు, వాషింగ్ మెషీన్ల వాడకం**

గీజర్లు ఎక్కువగా విద్యుత్‌ను వినియోగిస్తాయి. అందువల్ల గీజర్లను అవసరమైనప్పుడు మాత్రమే వినియోగించండి. ఇక వాషింగ్ మెషీన్లను ఫుల్ లోడ్‌తో వినియోగించండి. బట్టలు సరిపోయేంత ఒకేసారి వేయండి. దీని వల్ల కరెంట్ ఆదా చేసుకోవచ్చు.

**ఏసీల వాడకం ఎలా తగ్గించాలి..?**

ఏసీల వల్ల కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుంది. అందుకే పగటిపూట కర్టెన్లు తెరిచి రూమ్ లోపలికి వెలుతురును రానివ్వండి. వెంటిలేషన్ రావడం వల్ల ఏసీ వినియోగం కూడా తగ్గుతుంది. ఇక సోలార్ ప్లానెల్స్‌ను మీ ఇంటిపై ఏర్పాటు చేసుకోండి. దీని వల్ల కరెంట్ బిల్లు తగ్గుతుంది.

# 2026లో వెండి ధర పెరుగుతుందా.. ఇన్వెస్ట్ చేసే ముందు ఇవి తప్పక తెలుసుకోండి..




బంగారం కంటే వెండి ధరలు ఇప్పుడు జోరుగా పెరుగుతున్నాయి. డాలర్ బలహీనత, పారిశ్రామిక డిమాండ్ కారణంగా వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. ప్రపంచ మార్కెట్లో ఔన్సు వెండి ధర త్వరలోనే రూ.58 నుండి రూ.65 వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయాలను తప్పక తెలుసుకోండి.. ఈ సంవత్సరం ప్రారంభం నుండి బంగారం, వెండి ధరలు అంతకంతకూ పెరుగుతూ వచ్చాయి. ఏకంగా రికార్డు స్థాయిని చేరాయి. అయినప్పటికీ వెండి ధరలు బంగారం, స్టాక్స్, బాండ్లు వంటి వాటికంటే మెరుగైన పనితీరు కనబరుస్తుండటంతో ప్రజలు బంగారానికి ప్రత్యామ్నాయంగా వెండిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. మార్కెట్ నిపుణుల ప్రకారం.. వెండి ప్రస్తుతం పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్న ప్రధాన వనరుగా వేగంగా అభివృద్ధి చెందుతోంది.

**వెండి ధరలు పెరగడానికి కారణాలివే**

వెండి ధరలు భారీగా పెరగడం వెనుక అనేక ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ అంశాలు ఉన్నాయని పరిశ్రమ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**ప్రపంచ అంశాలు:** ప్రపంచవ్యాప్తంగా తక్కువ వడ్డీ రేట్లు, డాలర్ విలువలో కొనసాగుతున్న బలహీనత, పెట్టుబడిదారుల పెట్టుబడి దిశలో మార్పులు వెండిని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. సురక్షిత పెట్టుబడి: ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉండటం, డాలర్ విలువ క్రమంగా తగ్గుతుండటం వంటి సంకేతాల వల్ల ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు వెండిని సురక్షితమైన, లాభదాయకమైన పెట్టుబడిగా చూస్తున్నారు. పారిశ్రామిక డిమాండ్: ఇండియన్ సిల్వర్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అక్ష కాంబోజ్ ప్రకారం.. వెండికి దీర్ఘకాలికంగా పారిశ్రామిక డిమాండ్ బలంగా ఉంది. సౌర ఫలకాలు, బ్యాటరీలు, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ వంటి రంగాలు వెండిని ఎక్కువగా ఉపయోగించడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణం. ప్రస్తుత ప్రపంచ మార్కెట్ వాతావరణం అనిశ్చితితో నిండి ఉందని, దీని వల్ల వెండి ఆధారిత పెట్టుబడి ఉత్పత్తులకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని నిపుణులు అంటున్నారు.

**రాబోయే రోజుల్లో వెండి ధర ఎంత ఉంటుంది..?**

ప్రస్తుత మార్కెట్ ట్రెండ్‌ను పరిశీలిస్తే.. వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు స్పష్టమైన అంచనాలు ఇచ్చారు. ప్రపంచ మార్కెట్‌లో ఔన్సు వెండి ధర త్వరలో 58డాలర్ల నుంచి 65డాలర్లకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే మనదేశంలోనూ వెండి ధరలు పెరుగుతాయి. పారిశ్రామిక వినియోగం, సురక్షిత పెట్టుబడి సెంటిమెంట్, సరఫరా పరిమితుల కలయిక వెండి ధరను పెంచే అవకాశం ఉందని అక్ష కాంబోజ్ తెలిపారు.వెండి ధర పెరుగుతున్నప్పటికీ, పెట్టుబడులు పెట్టేవారు సొంతంగా పరిశోధన చేసి, ఆర్థిక నిపుణుల సలహా తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# 4 గంటలు చాలు.. చలికాలంలో అదిరిపోయే వ్యాపారం.. తక్కువ పెట్టుబడితో ఊహించని లాభాలు..




చలికాలంలో తక్కువ పెట్టుబడితో అద్భుతమైన ఆదాయం సంపాదించాలనుకుంటున్నారా.. సూప్ వ్యాపారం సరైన అవకాశం. ప్రజలు వెచ్చని, ఆరోగ్యకరమైన ఆహారం కోసం చూసే ఈ సీజన్‌లో తాజా సూప్‌లకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఇంటి నుంచే ప్రారంభించి, తక్కువ రిస్క్‌తో రోజువారీగా భారీ లాభాలు పొందవచ్చు.

**4 గంటలు చాలు.. చలికాలంలో అదిరిపోయే వ్యాపారం.. తక్కువ పెట్టుబడితో ఊహించని లాభాలు..**

చలికాలం అంటే చలి మాత్రమే కాదు, సంపాదనకు అనేక అద్భుతమైన అవకాశాలను తెచ్చే సీజన్ కూడా. తక్కువ పెట్టుబడితో రోజువారీ అద్భుతమైన ఆదాయానికి హామీ ఇచ్చే ఒక అద్భుతమైన బిజినెస్ ఆప్షన్స్ ఉన్నాయి. మీ ఉద్యోగంతో పాటు అదనపు ఆదాయం కోసం చూస్తున్నా లేదా ఇంటి నుంచే చిన్న వ్యాపారం చేయాలనుకునేవారికి సూప్ అమ్మడం ఒక చాలా మంచి మార్గం. చలికాలంలో ప్రజలు వేడి వేడి సూప్ తాగడానికి ఇష్టపడతారు. ఈ డిమాండ్‌ను అందిపుచ్చుకుంటే గణనీయమైన ఆదాయం పొందవచ్చు.

**సూప్ వ్యాపారం ఎందుకు బెస్ట్?**

చలికాలంలో చలి నుంచి ఉపశమనం పొందడానికి రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ప్రజలు తేలికైన, ఆరోగ్యకరమైన ఆహారం కోసం చూస్తారు. అటువంటి వారి మొదటి ఎంపిక ఫ్రెష్‌గా తయారుచేసిన సూప్. ప్యాక్ చేసిన సూప్‌లలో ఈ తాజాదనం ఉండదు కాబట్టి, ఈ వ్యాపారం బాగా వృద్ధి చెందుతుంది. అందుకే ఈ సీజన్‌లో ఈ వ్యాపారం తక్కువ రిస్క్‌తో వృద్ధి చెందుతుంది.

**తక్కువ పెట్టుబడితో..**

సూప్ వ్యాపారాన్ని ప్రారంభించడానికి పెద్దగా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. గ్యాస్ స్టవ్, కొన్ని పాత్రలు, తాజా కూరగాయలు, మసాలా దినుసులు వంటి ప్రాథమిక వస్తువులతో ఈ వ్యాపారాన్ని మొదలుపెట్టవచ్చు. మీరు ఇంటి నుంచే తయారుచేసి డెలివరీ చేయాలనుకున్నా లేదా చిన్న కార్నర్‌ను ఏర్పాటు చేయాలనుకున్నా, రెండు మార్గాల్లోనూ మంచి ఆదాయం పొందవచ్చు. ప్రతి సాయంత్రం 3-4 గంటలు మాత్రమే కేటాయించగలిగితే, ఈ వ్యాపారాన్ని మీ ప్రస్తుత ఉద్యోగానికి అదనపు ఆదాయ వనరుగా చేసుకోవడం చాలా ఈజీ.

**సరైన స్థానంతో భారీ లాభాలు**

మీరు దుకాణం తెరవాలనుకుంటే, స్థానం కీలకం. మార్కెట్ ప్రాంతాలు, కార్యాలయాల దగ్గర, పాఠశాలలు, కళాశాలలు లేదా బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌ల సమీపంలో వంటి జనాలు ఎక్కువగా ఉండే ప్రదేశాన్ని ఎంచుకుంటే ఆదాయం పెరుగుతుంది. ఈ ప్రదేశాలలో ప్రజలు త్వరగా అయ్యే చిరుతిండి కోసం చూస్తుంటారు. వేడి సూప్ వాకి మంచి ఆప్షన్.

రుచి, నాణ్యతే బలం

ఈ వ్యాపారంలో విజయానికి ముఖ్య కారణాలు రుచి, తాజాదనం.

మీ సూప్ ఎంత రుచిగా ఉంటే, కస్టమర్‌లు అంత తొందరగా మీకు రెగ్యులర్ అవుతారు.

టమాటో, స్వీట్ కార్న్, వెజిటబుల్ వంటి వివిధ రుచులను అందించడం ద్వారా కస్టమర్లను ఆకర్షించవచ్చు.

మీరు నాణ్యతను స్థిరంగా కొనసాగిస్తే, మీ చిన్న సూప్ కార్నర్ త్వరగా పెద్ద బ్రాండ్‌గా మారే అవకాశం ఉంటుంది.

**లాభాలు ఎంత?**

సూప్ వ్యాపారంలో లాభాలు (మార్జిన్) చాలా ఎక్కువ.

**ఖర్చు:** ఒక గిన్నె సూప్ తయారు చేయడానికి సుమారు రూ.10 నుంచి రూ.15 మాత్రమే ఖర్చవుతుంది.

**అమ్మకం:** దీనిని సులభంగా రూ.40 నుంచి రూ.50 వరకు అమ్మవచ్చు.

**ఆదాయం:** మీరు నెలకు 2,000 గిన్నెలు అమ్మినా రూ.80,000 నుండి రూ.1 లక్ష వరకు ఆదాయం పొందవచ్చు.

కాబట్టి తక్కువ పెట్టుబడితో ఎక్కువ సంపాదించాలనుకునేవారికి చలికాలంలో సూప్ వ్యాపారం ఒక మంచి అవకాశం.

# షాకింగ్ న్యూస్.. ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్ చేయనున్న బంగారం ధరలు.. మరీ ఇంతలా..



బంగారం ధరలు ఆల్ టైమ్ రికార్డును అధిగమించి మరింత పెరగనున్నాయనే వార్తలు వస్తున్నాయి. ఈ వారంలో రికార్డ్ బ్రేక్ చేయనున్నాయని చెబుతున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలతో గత కొద్ది నెలలుగా గోల్డ్ రేటులో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్న విషయం మనందరికీ తెలిసిందే. బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ధరలకు ఎక్కడా బ్రేక్ అనేది పడటం లేదు. రోజు ఎంతకొంత పెరుగుతూనే సరికొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలతో రేట్లు పెరుగుతూ గోల్డ్ ప్రియులను షాక్‌కు గురి చేస్తున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా అదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దాదాపు తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. సామాన్య, మధ్యతరగతి జనం షాపుల వద్దకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. దీంతో పెళ్లిళ్ల సీజన్ల సమయంలో కూడా బంగారం షాపులు వెలవెలపోయి దర్శనమిస్తున్నాయి. కస్టమర్లు రాకపోవడంతో బంగారం షాపులకు కూడా డిమాండ్ ఉండటం లేదనే చెప్పుకోవాలి. ఈ క్రమంలో బంగారం ధరలపై మరో షాకింగ్ న్యూస్ వచ్చింది. మరికొన్ని వారాల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆరు నుంచి ఏడు వారాల తర్వాత బంగారం ధరలు మరింత చేయనున్నాయని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత వారం బంగారం ధరలు 3 శాతం పెరిగాయి. ఈ వారం సరికొత్త రికార్డును సృష్టించే అవకాశముందని చెబుతున్నారు. పది గ్రాములకు రూ.5 వేల వరకు పెరగొచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇండియాలో పెళ్లిళ్ల సీజన్‌తో పాటు %ఖూ% సెంట్రల్ బ్యాంక్ త్వరలో వడ్డీ రేటును తగ్గించే అవకాశముంది. ఇక రష్యా, నాటో, ఉక్రెయిన్ మధ్య వివాదం ముదురుతోంది. ఈ కారణాలు బంగారం ధరల పెరుగుదలకు దారితీయవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సంవత్సరంలో బంగారం ధరలు 60 శాతం పెరిగాయి. అక్టోబర్ 17న దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది.ఈ వారంలో మరింత గరిష్ట స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని బిజినెస్ వర్గాలు అంచనా కడుతున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే బంగారం ప్రియులకు షాక్‌గా చెప్పుకోవచ్చు.

**నేడు స్థిరంగా బంగారం ధరలు**

నేడు బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,29,810 వద్ద కొనసాగుతుండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,18,990 వద్ద ఉంది.

# 20 ఏళ్ల హోమ్ లోన్ ఈఎంఐ 11 ఏళ్లకే క్లోజ్.. ఈ రెండు ట్రిక్స్‌తో మీ టెన్షన్ తీరినట్లే

మనకు ఈఎంఐలు ఉంటే నెల నెలా వచ్చే జీతం వాటికే సరిపోతుంది. ఈఎంఐ చెల్లించిన తర్వాత మన ఖర్చులకు కూడా డబ్బులు ఉండవు. ఈఎంఐలు ఉంటే తలకు మించిన భారంగా అనిపిస్తాయి. వాటి గడువు ఎప్పుడు వస్తుందా..? అని భయపడుతూ ఉంటాం. సొంతింటి కల అందరికీ ఉంటుంది. మంచి ఇల్లు కట్టుకుని కుటుంబంతో హాయిగా గడపాలని కలలు కంటూ ఉంటారు. ధరలన్నీ పెరిగిన క్రమంలో సొంత ఇల్లు కట్టుకోవాలంటే లక్షలతో కూడుకున్న పని. సామాన్య, మధ్యతరగతి ప్రజలకైతే సొంతిల్లు నిర్మించుకోవడం పెద్ద కష్టమేనని చెప్పాలి. కొంతమంది అప్పు తెచ్చుకుని లేదా బ్యాంక్ నుంచి హోమ్ లోన్ తీసుకుని ఇల్లు నిర్మించుకుంటారు. హోమ్ లోన్ కావాలంటే మీ స్థిరాస్తులు తాకట్టు పెట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం చాలా ప్రాసెస్ ఉంటుంది. హోమ్ లోన్ ఈఎంఐ 20 ఏళ్ల వరకు ఉంటుంది. ఇన్ని సంవత్సరాలు కట్టాలన్నా మీకు భారమే అనిపిస్తుంది. అయితే కొన్ని ట్రిక్స్ పాటిస్తే 20 ఏళ్ల ఈఎంఐని కేవలం 11 ఏళ్లలోనే మీరు పూర్తి చేయొచ్చు. దీని వల్ల మీకు డబ్బులు కూడా ఆదా అవుతాయి.

**ఈఎంఐ పెంచుకోండి**

మీ జీతం ప్రతీ సంవత్సరం పెరుగుతుంటే.. ఈఎంఐ కూడా పెంచుకోండి. ఇలా ప్రతీ ఏడాది మీరు పెంచుకోవడం వల్ల మీ లోన్‌ను వీలైనంత తక్కువ సంవత్సరాల్లో తీర్చవచ్చు. ఏడాదికి 5 శాతం పెంచుకుంటూ వెళ్లండి. అంతేకాకుండా మీరు 20 ఏళ్లు ఈఎంఐ రూపంలో చెల్లించాలంటే వడ్డీ కూడా ఎక్కువ కట్టాల్సి ఉంటుంది. అదేకాకుండా ముందే క్లోజ్ చేసుకుంటే మీకు వడ్డీ మిగులుతుంది. ఉదాహరణకు మీరు హోమ్ లోన్ రూ.60 లక్షల లోన్ తీసుకుని కాల వ్యవధి 20 ఏళ్లు నిర్ణయించుకున్నారనుకుందాం. మీరు కట్టే ఈఎంఐలో ఎక్కువ భాగం వడ్డీకే పోతుంది. అసలు చాలా స్లోగా తగ్గుతూ ఉంటుంది. ఇలా కట్టుకుంటూ పోతే వడ్డీ పోనూ పదేళ్ల తర్వాత కూడా రూ. 42 లక్షల 60వేలు చెల్లించాల్సి ఉంటుంది. అయతే ప్రతీ ఏడాది ఈఎంఐ కట్టే అమౌంట్ పెంచుకుంటూ పోతే మీరు 11 ఏళ్లల్లోనే లోన్ కంప్లీట్ చేసే అవకాశం ఉంటుంది.

**అదనపు ఈఎంఐ చెల్లించండి**

ఇక మీరు కట్టాల్సిన ఈఎంఐ కంటే ప్రతీ ఏడాదిలో ఒక అదనపు ఈఎంఐ చెల్లించండి. దీని వల్ల మీ లోన్ టెన్యూర్ తగ్గిపోవడమే



కాకుండా త్వరగా చెల్లించడం ద్వారా వడ్డీ కూడా ఆదా అవుతుంది. మీరు బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదిస్తే మీ ఈఎంఐ అమౌంట్‌ను పెంచుతారు. మీకు హోమ్ లోన్ ఉండి ఈఎంఐ ఎక్కువ కట్టే స్తోమత ఉంటే ఈ ట్రిక్ పాటించడం బెటర్. దీని ద్వారా మీకు డబ్బులు చాలా ఆదా అవ్వడమే కాకుండా లోన్ త్వరగా తీరిపోతే మీకు టెన్షన్ తగ్గుతుంది.

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజు నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ.అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ డం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ డం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ డం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.

# బర్త్‌డే వెకేషన్‌లోనూ అందాల ఆరబోత





దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదబరింతంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటి అవార్డ్‌ను తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి ఆస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.

# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా..." అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ.48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ.150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్-సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.



# సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా?

బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 s స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కెరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమా నులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్లైంది.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com